**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:304 | గురువారం జూన్ 5 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు: 12 | వెల రూ. 2.00


## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు.



**మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం**

**లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి**

2లో

### తెలంగాణ టెట్ ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల..

## ఏ సబ్జెక్ట్ ఎప్పుడంటే..




తెలంగాణ టెట్ 2025 ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల చేసింది ప్రభుత్వం... రాష్ట్రవ్యాప్తంగా జూన్ 18 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనుంది ప్రభుత్వం. ఈ పరీక్షలు రెండు షిఫ్ట్ లలో జరగనున్నాయి. పేపర్ – 1, పేపర్ – 2 గా జరిగే ఈ పరీక్షల కోసం జిల్లాల వారీగా ఎగ్జామ్ డేట్స్, సబ్జెక్టులు కేటాయించింది ప్రభుత్వం. 2లో..

## ఉనికి కోసమే కవిత లేఖ..

**టీ కప్పులో తుఫాన్ లాంటిది వాళ్ల లొల్లి: మంత్రి పొన్నం**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతాది 2లో

## నోరున్న కార్పొరేటర్లకే


**నిధులిచ్చే పద్ధతి మారాలి: ఎంపీ ఈటల**

జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా కొనసాగుతోంది.



మిగతాది 2లో

## చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట..



**చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి**

అమరావతి: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టులు పెట్టారు. ఈ ఘటన దురదృష్టకరం, హృదయ విదారకమని పేర్కొన్నారు.

"బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. చాలా బాధకలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' – సీఎం చంద్రబాబు

"ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన విషాదం దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం మరింత బాధాకరం. వేడుకల్లో ఇంత విషాదం జరగడం చాలా దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా" – డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## ప్రజా తీర్పునకు ఏడాది పూర్తి..

### క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబుకు అభినందనలు

**ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ కొనసాగుతోంది.**

అమరావతి: ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ కొనసాగుతోంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని ఆశీర్వదిస్తూ ప్రజలు తీర్పు ఇచ్చి ఏడాదైన సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని మంత్రులు అభిప్రాయపడ్డారు. అనంతరం బల్లలు చరుస్తూ సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.
ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చిస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలో రూ.8.22 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ విడుదల, శ్రీకాకుళం జిల్లాలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌పై చర్చిస్తున్నట్లు సమాచారం.



## భాషా వివాద నేపథ్యం..

**కమల్‌హాసన్ రాజ్యసభ నామినేషన్ వాయిదా**



2లో

## బెంగళూరులో ఆర్సీబీ జట్టుకు ఘన స్వాగతం..

**ఆర్సీబీ టీమ్ ఐపీఎల్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు.**



మిగతాది 2లో

బెంగళూరు: 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి బెంగళూరు జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది.

## కాకినాడలో కలకలం..

**ఒకే గదిలో తల్లి, కుమారుడి మృతదేహాలు!**

రేచర్లపేటలో ఒకే గదిలో తల్లి, కుమారుడి మృతి కలకలం రేపింది. వివాహిత రమ్యదీప్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు.



2లో

# సంపాదకీయం

## పాపం, జగన్ ఇంకా నమ్మలేకపోతున్నారు



జూన్ 4- ఏడాది క్రితం ఇదే రోజున తెలుగు ప్రజలు జగన్‌కు వెన్నుపోటు పొడిచిన సంగతి బైటపడింది. మూడు లక్షల కోట్లు గుమ్మరించినా ఇదే రోజున, "నువ్వెవరో మాకు తెలియదు ఫో!" అంటూ ప్రజలు జగన్‌ను అధికారం లోంచి గెంటేశారు. అందుకే ఈ రోజును ఆయన 'వెన్నుపోటు దినం'గా పాటిస్తున్నారు. అలా పాటించాలని రాష్ట్రంలోని అన్ని వయసుల వారికి పిలుపు ఇస్తున్నారు. సంవత్సరమైనా తెలుగువారు చేసిన ద్రోహం తాలూకు మనోవేదన జగన్‌ను వదలడం లేదు. తిన్న ఇంటి వాసాలను లెక్కపెట్టినట్టుగా తాను విదిల్చిన డబ్బుతో తిని, తాగిన జనం తనకు వెన్నుపోటు పొడవడం ఏమిటో జగన్‌కు అర్థం కావడం లేదు. ఓటర్లు తన సొమ్ము తిని తనకే వెన్నుపోటు పొడవడం వెనక చంద్రబాబు, లోకేశ్‌ల కుట్ర ఉందనీ, లేకపోతే 175కి 175 సీట్లూ వచ్చి ఉండేవని జగన్ నమ్ముతున్నారు. అందుకే ఈ కుట్రల్ని తిప్పికొట్టడానికి ఆయన పూనుకున్నారు. "హు! ఇంత విశ్వాసఘాతం ఎక్కడైనా ఉంటుందా?" అంటూ ఆయన తీవ్ర ఆవేదనకు లోనైన సందర్భాలు అనేకం మీడియాలో కూడా వచ్చాయి. జనం డబ్బు వారి మోహాన్నే ఎంత ధారపోశారో..! ఇంతగా తినిపించి, పేకాటలు ఆడించి, పీపాలు తాగించి బదులుగా తనకు ఒక్క ఓటు ముక్క వేస్తారనుకుంటే... చివరకు ఏం చేశారు!? చప్పుడు రాకుండా వెన్నుపోటు పొడిచారు. అంతకుముందు 151 సీట్లు ఇచ్చిన జనమే, 11 సీట్లు విదిల్చారు. అవసరమైనప్పుడు వదిలేసి, ప్రతిపక్షం చంకనెక్కడాన్ని మించిన 'వెన్నుపోటు' మరొకటి ఉంటుందా? "హే.... ప్రభూ! ఏమిటీ దారుణం!" కలికాలం ముగింపునకు వచ్చిందా అన్నట్టు జగన్ ఎంత ఆవేదనకు లోనయ్యారో సజ్జల రామకృష్ణారెడ్డికి తెలుసు, వాళ్ళబ్బాయి చిరంజీవి సజ్జల భార్గవరెడ్డికి తెలుసు. అందుకే చంద్రబాబు నాయుడు మీద, లోకేశ్ మీద, పవన్ కళ్యాణ్ మీద అంత దుర్మార్గమైన వ్యాఖ్యానాలను భార్గవరెడ్డి సోషల్ మీడియాలో పెట్టించింది. పాపం భార్గవరెడ్డి ఆవేదనను అర్థం చేసుకోలేని సుప్రీంకోర్టు "బెయిల్ లేదు.... గియిల్ లేదు" అని కసిరి పారేసింది.

ఇక జగన్ అయితే- రాజకీయాల్లో విలువలు లేకుండా పోతున్నాయని బాగా ఫీలయ్యారు. ఇంకా చాలా చాలా అన్నారు. తాను అబద్ధాలు చెప్పలేకపోవటం, అవినీతికి పాల్పడకపోవడం, ప్రజాస్వామిక పద్ధతుల్ని నమ్ముకోవడం వల్ల కూడా ప్రజలు దొంగహామీల వలలో పడి ఇటువంటి తీర్పు ఇచ్చి ఉంటారని సమాధానపడ్డారు. అమ్మలకు, అయ్యలకు, తాతలకు, అవ్వలకు, అక్క చెల్లెమ్మలకు, మావయ్యా అని నోరారా పిలిచే మేనల్లుళ్ళకు, మేనకోడళ్లకు, ప్లీడర్లకు, ఆటోవాలాలకు, ఓటున్న ప్రతి ఒక్కరికీ ఆరారగా, వరి నారుమడి మీద నీరు చల్లినట్టు, డబ్బు పంచుతూన్నందున, తాను 30 ఏళ్ళపాటు అధికారంలో ఉంటానని జగనన్న భావించారు. ఆయన మనోగతం ఎరిగిన తెలుగు జ్యోతిష్యులు కూడా ఉగాదినాడు%-% జగన్ ఏకంగా 12 సంవత్సరాల 8 నెలల 15 రోజుల 11 గంటల 37 నిముషాలు ఈ రాష్ట్రాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి నిస్వార్థ సలహాలతో ఏకఛత్రాధిపత్యంగా పాలిస్తారని పంచాంగాల సాక్షిగా వేదాశీర్వాదాలు పలికి, భారీ దక్షిణలు తీసుకొని వెళ్లిపోయారు. ఈ భవిష్యద్దర్శనాల్ని జగనన్న ఒక్కరే కాదు, గుంటూరులో బోరుగడ్డ అనిల్ నమ్మాడు. అమరావతి ప్రాంతంలో నందిగం సురేష్ నమ్మాడు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధనరెడ్డి, ఆళ్ల నాని, కొడాలి నాని, పేర్ని నాని, అంబటి, రజని... ఇంకా చాలామంది నమ్మారు. మాచర్లకు ప్రభువుల లాంటి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బ్రదర్స్ నమ్మారు. కాకినాడలో అనంతబాబూ నమ్మాడు. ఆయన గాడ్ ఫాదరూ నమ్మారు. అలా ముప్ఫయ్ ఏళ్ళ పాటు మన "ప్రజాసేవకు" ఎదురేలేదని మనసా వాచా కర్మణాః నమ్మిన రౌడీలు, కబ్జా కోరులు, రేషన్ బియ్యం దొంగలు, హంతకులు, మోసగాళ్లు, థర్డ్ రేట్ కాంట్రాక్టర్లు, పొలిటికల్ బ్రోకర్ల దురాగతాలను చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ఊరూరా తిరిగి టముకు వేశారు. జగన్ పట్టించుకోలేదు. కానీ, జనం పట్టించుకున్నారు. ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడంలో విశేషానుభవం గడించిన సజ్జల రామకృష్ణారెడ్డి జనం ఇవన్నీ పట్టించుకుంటారా అంటూ "అంతరంగిక" సలహా ఏమైనా ఇచ్చారేమో తెలియదు గానీ, జగన్ మాత్రం "థర్టీ ఇయర్స్" థియరీకే ఫిక్స్ అయిపోయారు.

వీళ్ళను చూసి ఆఫీసర్లూ తయారైపోయారు. "జరుగు... జరుగు..." అంటూ ఇప్పుడు వీళ్ళు కూడా వాళ్ళతో పాటు జైళ్ళ బాట పడుతున్నారు. పాపం జనం వెన్నుపోటు వల్లే కదా ఇంతమందికి ఇన్ని కష్టాలు? ఐదేళ్ళ పాటు జగన్ పంచిన ప్రలోభాలకు లొంగి జనం విశ్వాసం చూపించి ఉంటే%-% చంద్రబాబు, లోకేశ్ ఇప్పుడు ఎక్కడ ఉండేవారు? రఘురామకృష్ణంరాజు పరిస్థితి ఏమిటి? కొడాలి నానికి గుండెపోటు వచ్చేదా? వల్లభనేని వంశీ వెలిసిపోయిన జుట్టుతో ఖళ్ ఖళ్ మని దగ్గుతూ బెజవాడ జైలులో ఉండేవాడా? పుంగనూరు ప్రభువులవారు గానీ, ప్రభుత్వ ప్రధాన 'సలహాదారు'లు గానీ కబ్జా చేసిన భూముల్లోకి కలెక్టర్ అయినా కన్నెత్తి చూసేవారా? ఇప్పుడు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సైతం వెళ్ళి, "ఇది ప్రభుత్వ భూమి. బీ కేర్‌ఫుల్" అంటూ బోర్డులు పాతి పెడుతున్నారు. ఫస్ట్ టర్మ్‌లో పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును ఆయన సర్వీస్‌లో చివరి ఐదేళ్ళూ అసలు ఉద్యోగంలో లేకుండా చేశారు గానీ, అరెస్ట్ చేసి జైల్లో మాత్రం పెట్టలేకపోయారు. జగన్‌కు అది తీరని కోరికగానే మిగిలిపోయింది. జనం వెన్నుపోటు పొడవకుండా ఉన్నట్టయితే, ఈ టర్మ్‌లో జగన్ కోరిక తీరేది. పిఎస్ఆర్ ఆంజనేయులుకు వెలిసిపోయిన జుట్టుతో కళావిహీనంగా బెజవాడ జైలులో ఉండ వలసిన పరిస్థితి వచ్చేది కాదు. మద్యం మహా కుంభకోణం వైపు వేలెత్తి చూపించడానికి ఎవడికైనా ఎన్ని గుండెలు కావాలి!? ఇంకా ఎన్ని వేలకోట్లు పోగడిపోయేవి!? అందుకే, తనకు జనం వెన్నుపోటు పొడిచే విధంగా వెనుక నుంచి కుట్ర పన్నిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ నడుపుతున్న "అప్రజాస్వామిక" రాజకీయాలకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేసి, కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని జగన్ "పిలుపు" ఇచ్చారు. ఇక, ఆ తరువాత జనం దయ, జగన్ ప్రాప్తం!

## భాషా వివాద నేపథ్యం..

### కమల్‌హాసన్ రాజ్యసభ నామినేషన్ వాయిదా

మొదటి పేజీ తరువాయి

'థగ్ లైఫ్' సినిమా ఈవెంట్‌లో కన్నడ భాషపై మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ భాషా వివాదం నేపథ్యంలో ఆయన రాజ్యసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడాన్ని వాయిదా వేసుకున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. త్వరలో విడుదల కాబోయే తన చిత్రం 'థగ్ లైఫ్' వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు తెలిపాయి.

కమల్ 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. విపక్ష ఇండియా కూటమిలో ఇది భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. దీంతో కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే విషయాన్ని డీఎంకే-ఎంఎన్ఎం ఇటీవల ఖరారు చేశాయి.

ఇటీవల నిర్వహించిన 'థగ్‌లైఫ్' సినిమా ఈవెంట్‌లో తమిళం నుంచే కన్నడ పుట్టిందని కమల్ వ్యాఖ్యానించడంతో భాషా వివాదం మొదలయ్యింది. కమల్ వ్యాఖ్యలను కన్నడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో కర్ణాటకలో థగ్‌లైఫ్ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూ ఆ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్‌ను మంగళవారం విచారించిన న్యాయస్థానం కమల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని వ్యాఖ్యానించింది. దీంతో ఈ చిత్రాన్ని కర్ణాటకలో ప్రస్తుతానికి విడుదల చేయకూడదని కమల్‌హాసన్ (%ఖుఝశ్రీ ఝుయుఅ%) నిర్ణయించారు. అనంతరం, తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ 'కేఎఫ్‌సీసీ'కి కమల్ లేఖ రాశారు. అయితే, అందులోనూ సారీ చెప్పకపోవడం గమనార్హం.

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి

పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పేటటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

### తెలంగాణ టెట్ ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల..

## ఏ సబ్జెక్ట్ ఎప్పుడంటే..

మొదటి పేజీ తరువాయి

ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 :30 గంటల వరకు రెండో షిఫ్ట్ నిర్వహించనున్నారు.

5 వ తరగతి వరకు బోధించాలనుకునే అభ్యర్థులకు పేపర్ 1, ఆరో తరగతి, ఆపై బోధించాలని అనుకునే అభ్యర్థులకు పేపర్ 2 కింద ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో ఉండగా, కొన్ని సబ్జెక్టులకు హిందీ, కన్నడ, తమిళం, ఉర్దూ, మరాఠీ, బెంగాలీ, సంస్కృతం మాధ్యమాల్లో కూడా ఉండనున్నాయి పేపర్ 2విభాగంలోని మ్యాథ్స్, సైన్స్ ఎగ్జామ్ తో ప్రారంభమయ్యే ఈ పరీక్షలు వరుసగా 16 సెషన్లలో జరగనున్నాయి. జూన్ 30న మైనారిటీ భాషల్లో జరిగే మాథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్, తో పరీక్షలు ముగియనున్నాయి. జిల్లాల వారీగా కేంద్రాలు, సంబంధిత సబ్జెక్టులు, పరీక్షా తేదీల వివరాలు షెడ్యూల్ లో వెల్లడించింది ప్రభుత్వం.నిజామాబాద్, జగిత్యాల, పటాన్చెరు, సంగారెడ్డి నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్, సిరిసిల్ల, మంచిర్యాల, ములుగు, మహబూబ్నగర్, మెదక్ జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు షెడ్యూల్లో తెలిపింది ప్రభుత్వం.

త్వరలోనే హాల్ టికెట్స్ విడుదల చేస్తామని.. అఫీషియల్ వెబ్ సైటులో డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపింది ప్రభుత్వం. అభ్యర్థులు షెడ్యూల్ కి అనుగుణంగా తేదీలు గమనించి ఎగ్జామ్స్ కి సిద్ధమవ్వాలని తెలిపింది ప్రభుత్వం.

## జులై 21 నుంచి

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్‌పై సమావేశాల కోసం విపక్షాలు పట్టుపడుతున్న వేళ ఈ ప్రకటన వెలువడింది.**

జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఆ రోజు ఉదయం 11లకు రాజ్యసభ, లోక్‌సభ సమావేశమవుతాయని వెల్లడించారు. ఈ సమావేశ తేదీలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంట్ వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.

ఓ పక్క విపక్షాలు ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్‌ను ప్రత్యేకంగా సమావేశ పర్చాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రిజిజు స్పందిస్తూ.. వర్షాకాల సమావేశాల్లో అన్ని అంశాలను పార్లమెంట్ నిబంధనల ప్రకారం చర్చిస్తామని చెప్పారు.

ఇక ఆపరేషన్ సిందూర్ తదితర అంశాలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని మంగళవారం ఇండియా కూటమికి చెందిన 16 ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశాయి. దీనిపై ఢిల్లీలో జరిగిన కూటమి సమావేశంలో కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, దీపేందర్ హుడా, తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఓబ్రియెన్, రాష్ట్రీయ జనతాదళ్ నేత మనోజ్ ఝా, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్‌గోపాల్ యాదవ్, శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ సహా పలు పార్టీల నేతలు పాల్గొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ సమావేశంలో పాల్గొనకపోయినా ప్రత్యేక సమావేశం కోసం ప్రధానికి విడిగా లేఖ రాయనున్నట్లు వెల్లడించింది. బడ్జెట్ సమావేశాలు ఈ ఏడాది జనవరి 31న మొదలై.. ఏప్రిల్ 4న ముగిసిన విషయం తెలిసిందే.

## ప్రజా తీర్పునకు ఏడాది పూర్తి.. క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబుకు అభినందనలు



అమరావతి: ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ కొనసాగుతోంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమిని ఆశీర్వదిస్తూ ప్రజలు తీర్పు ఇచ్చి ఏడాదైన సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని మంత్రులు అభిప్రాయపడ్డారు. అనంతరం బల్లలు చరుస్తూ సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చిస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలో రూ.8.22 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ విడుదల, శ్రీకాకుళం జిల్లాలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌పై చర్చిస్తున్నట్లు సమాచారం.

## కాకినాడలో కలకలం..

### ఒకే గదిలో తల్లి, కుమారుడి మృతదేహాలు!

మొదటి పేజీ తరువాయి

కాకినాడ: నగరంలోని రేచర్లపేటలో ఒకే గదిలో తల్లి, కుమారుడి మృతి కలకలం రేపింది. వివాహిత రమ్యదీప్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. మృతిచెందిన ఆమె నాలుగేళ్ల కుమారుడు ప్రశాంత్ కాళ్లు, చేతులు, నోరు, ముక్కుకు ప్లాస్టర్లు ఉన్నాయి. రెండు నెలల క్రితం రమ్యదీప్తి అబుదాబి నుంచి వచ్చారు. ఆమె భర్త శరత్‌బాబు ప్రస్తుతం గల్ఫ్‌లోనే ఉంటున్నారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

## బెంగళూరులో ఆర్సీబీ జట్టుకు ఘన స్వాగతం..

మొదటి పేజీ తరువాయి

ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు కోలాహలం నెలకొంది.

తొక్కిసలాట.. పలువురికి గాయాలు

ఆర్సీబీ టీమ్‌కు చిన్నస్వామి స్టేడియంలో సాయంత్రం కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతో అక్కడికి కూడా భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భారీ సంఖ్యలో అభిమానులు రావడంతో స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. పలువురు అభిమానులకు గాయాలయ్యాయి.

## ఉనికి కోసమే కవిత లేఖ..

### టీ కప్పులో తుపాన్ లాంటిది వాళ్ల లొల్లి: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం (జూన్ 4) గాంధీభవన్?లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని.. అందుకే ఆమె తన తండ్రి కేసీఆర్ కు లేఖ రాసిందన్నారు. కవిత, బీఆర్ఎస్ పంచాయితీ టీకప్పులో తుపాన్ లాంటిదని ఎద్దేవా చేశారు. వాళ్ళ ఉనికి కోసం రాజకీయంగా దృష్టి మరల్చడానికి మాత్రమే కవిత లెటర్ రాసిందని ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలను జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని స్వతంత్ర కమిషన్ విచారిస్తున్నదని.. కమిషన్ పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పేరుతో నీళ్లు ఇస్తే పర్వాలేదు కానీ.. నీళ్ల పేరుతో బీఆర్ఎస్ నేతలు కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తరుపున ప్రజల సమస్యలు విని పరిష్కారించేందుకు గతంలో గాంధీ భవన్‌లో ముఖాముఖి జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని బుధవారం (జూన్ 4) నుంచి పునః ప్రారంభిస్తున్నామని తెలిపారు.

ప్రజాపాలన కావాలని కోరుకున్న ప్రతి కామన్ మెన్?కు గాంధీ భవన్ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఇక్కడ వచ్చిన అప్లికేషన్లను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పరిష్కారిస్తామన్నారు. మంత్రులను కల్వడానికి ఇబ్బంది కలగొచ్చు కానీ తల్లి లాంటి గాంధీ భవన్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు. గ్రీన్ చానల్ ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లులేని ఊరు, హనుమంతుని గుడి లేని గ్రామం లేదన్నారు. హైదరాబాద్ లో లక్ష రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యల్లోకి నెట్టిన వారు ఇప్పుడు మనల్ని విమర్శిస్తున్నారని బీఆర్ఎస్?పై ఫైర్ అయ్యారు.

## నోరున్న కార్పొరేటర్లకే

### నిధులిచ్చే పద్ధతి మారాలి: ఎంపీ ఈటల

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా కొనసాగుతోంది. హైదరాబాద్ మహా నగరంలో సమస్యలపై కార్పొరేటర్లు , ఎక్స్అఫిషియో సభ్యులు, మేయర్, డిప్యూటీ మేయర్, అధికారులంతా కలిసి చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో వీధి దీపాలు, నాలాల విస్తరణ, వరదల విలయం, ట్రాఫిక్ ఇబ్బందులు సహా పలు అంశాలపై ప్రశ్నలు, సమాధానాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భాజపా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. నగరంలోని రైల్వే క్రాసింగ్‌ల వద్ద సమస్యలు పరిష్కరించాలని సూచించారు. నోరున్న కార్పొరేటర్లకే నిధులిచ్చే పద్ధతికాకుండా.. పార్టీలతో సంబంధం లేకుండా సమస్యలు ఉన్న అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు.

అనంతరం కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవంలో కేంద్రం సహకారానికి ఈటల కృషిచేయాలని అడగ్గా.. అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాక ఆర్‌వీ కర్ణన్ తొలిసారి హాజరయ్యారు.

# గొల్ల కుర్మలకు నగదు బదిలీ వెంటనే ప్రారంభించాలి

● జిఎంపియస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

యాదాద్రి భువనగిరి జూన్ 4 జన సముద్రం న్యూస్: జిల్లా ప్రతినిధి:
గత అసెంబ్లీ ఎన్నికల ముందు గొల్ల కుర్మలకు ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ పథకం వెంటనే ప్రారంభించాలని గొౖరెల,మేకల పెంపందార్ల సంఘం జిఎంపిఎస్యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం భువనగిరిలోని టియన్జీవో భవనంలో %+వీూ% భువనగిరి మండల సదస్సు దేవునూరి బాలయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్దెపురం రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొౖరెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి యేడాదిన్నర దాటినా అమలు చేయలేదని విమర్శించారు.వరుసగా




ప్రభుత్వాలు గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప హామీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు.యాదాద్రి జిల్లాలో 342 మంది ?43,750 రూపాయల చొప్పున నాలుగేళ్ళ క్రితం డీడీలు తీసి కలెక్టర్ ఖాతాలో జమ చేయగా ప్రస్తుత ప్రభుత్వం వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకంలో ?700 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందనే సాకుతో ఏడాదిన్నర కాలంగా గొౖరెలు పంపిణీ నిలిపివేసిందని అన్నారు.అవినీతిపై విచారణ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.గొౖరెల మేకల పెంపకందారులు అనేక సంవత్సరాలు జిఎంపియస్ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 559,1016,64 జీవోలను పటిష్టంగా అమలు చేయాలని,జిల్లా పశుసంవర్ధక శాఖలో ఉన్న ఖాళీగా 42 పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,ఇప్పటికే ఉన్న వెటర్నరీ డాక్టర్లు గొౖరెల కాపరులకు అందుబాటులో ఉండాలని,పశు వైద్యశాలల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు.గొౖరెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం గొౖరెల మేకల పెంపకం దారుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా కోసం గొల్ల కుర్మలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా,ఉపాధ్యక్షులు మద్దెపురం బాలనర్సిహ్మా,జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీనివాస్,తెల్జూరి మల్లేష్,మన్నెబోయిన రాజలింగం మండల కార్యదర్శి పాక జహంగీర్,పర్వతి దశరథ,ఉడుత అంజనేయులు,తోటకూర అశోక్, వద్దె జమదగ్ని, కడారి కృష్ణ, కదిరె జంగయ్య, దయ్యాల మహేష్, వడి నాగరాజు, వద్దే రమేష్, పాక వెంకటేష్, గొర్ల మహేష్, పాక శివమణి, గంగన బోయిన పాండు,దయ్యాల మల్లేష్, మదిరే రాజయ్య, కిష్టయ్య, పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.04) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-
ఈ నెల 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో (శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ )లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో సిపిఎం శాఖ కార్యదర్శులు,మండల,జిల్లా కమిటి సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు.బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల,పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు.గ్యాస్ సబ్సిడీ తగ్గించి బ్యాంకులో డబ్బులు వేస్తామని చెప్పి మెల్లగా మెల్లగా సబ్సిడీని ఎత్తివేసి గ్యాస్ ధర



పెంచారని విమర్శించారు.ప్రతి ప్రభుత్వ రంగ సంస్థను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అమ్ముతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.దేశంలో జీవిస్తున్న ఏ వ్యక్తి కూడా సంతోషంగా లేరని భయంతో బతుకుతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు.ప్రజలు ప్రభుత్వాన్ని తమకున్న హక్కులు అడిగినా.. ?ప్రశ్నించిన..? నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దాడులు చేస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు.ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి నేటికీ ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు.రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని,పోచంపల్లి మండలానికి మొత్తమే రాలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపైన,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపైన క్యాడర్ కు అవగాహన కల్పించి,పోరాటాలు రూపొందించడానికి,సిపిఎం జాతీయ మహాసభలలో తీసుకున్న రాజకీయ నిర్మాణ కర్తవ్యాలను తెలియజేయడానికి ఈనెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణంలో క్లాసులను నిర్వహిస్తున్నామని ఈ క్లాసుల జయప్రదానికి అందరూ తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు.క్లాసులను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు యం.సాయిబాబు, ఎస్.వీరయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, యండి. జహంగీర్, సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య లు బోధిస్తారని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,మండల కమిటీ సభ్యులు నెలికంటి జంగయ్య,పట్టణ కమిటీ సభ్యులు కోడే బాల్ నర్సింహ,వడ్డేపల్లి యాదగిరి,బుగ్గ లక్ష్మయ్య,పొన్నమోని కృష్ణ,బేతి కమలమ్మ, మండల పట్టణ నాయకులు కోట భూపాల్ రెడ్డి, కోట పాండురంగారెడ్డి,గూడూరు కృష్ణారెడ్డి, పి. రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# “ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు: బర్రె జహంగీర్”

● 30 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా
నిరుపేదలో నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. నిన్న భువనగిరి నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని భువనగిరి పురపాలక సంఘం లోని వివిధ వార్డులకు 1200 ఇందిరమ్మ ఇండ్లను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ అధికారులు ప్రారంభించడం జరిగింది ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు పట్టణంలోని 8వ వార్డుకు 30 మంది కి చెందిన



నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారం మేరకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధృవీకరణ పత్రాలను అందజేస్తూ రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదల్లో పేదలకు ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షల రూపాయలతో మంజూరు పత్రాలు మీకు ఇవ్వడం జరుగుతుంది . మీరు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని మీరు కూడా ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కార్చకుండా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గత పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో నిజమైన నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నేడు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇళ్లే ఉన్నాయని ఇప్పుడు మళ్లి ఆ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల కళా సాకారమైందని ఇంకా కూడా అవసరమై ఇల్లు కట్టుకునే ఆలోచన ఉన్న పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవతో 8వ వార్డు దళిత, ముస్లిం, బలహీన వర్గాల వార్డు అయిన ప్రజలకు అన్ని రకాలుగా సహాయం చేయడం కోసం ఆమె ఇవ్వడం జరిగిందని ప్రత్యేకంగా వారికి వార్డు ప్రజల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మున్సిపల్ ఇంచార్జ్ వినోద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, గోపె శివ,దొంతి నిర్మల, బత్తుల బాబు, కడారి నరేష్ యాదవ్,దొంతి రాంచందర్,ఇట్టబోయిన శ్రవణ్, 30 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సైదాపూర్ ఘటనపై పోలీస్ శాఖ స్పందన

● బాధితుడికి న్యాయం చేస్తాం:కమిషనర్ గౌస్ ఆలం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 5
గత నెల 8న సైదాపూర్ శివారులో వాహన తనిఖీల సమయంలో చోటుచేసుకున్న సంఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తక్షణ చర్యలు తీసుకున్నారు. ఘటనపై బాధితుడు చేసిన ఫిర్యాదును స్వీకరించిన కమిషనర్, హుజురాబాద్ ఏసీపీ ద్వారా పూర్తి స్థాయిలో విచారణ జరిపించారు.

## ఘటన వివరాలు

సైదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ప్రొబెషనరీ ఎస్సై అగస్త్య భార్గవ్, కానిస్టేబుళ్లు ఆకాష్, అజయ్‌లు వాహన తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ





సందర్భంగా హుస్నాబాద్‌కు చెందిన బత్తుల మహేందర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేసిన పోలీసులు, ఆయనతో వాగ్వాదానికి దిగారు.ఆందోళన చెందిన మహేందర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కి ఫిర్యాదు చేశాడు.

## విచారణలో ఏమి తేలింది..?

ఏసీపీ హుజురాబాద్ సమర్పించిన నివేదిక ప్రకారం, వాహనదారుడు పోలీసులను ప్రశ్నించడం, వారితో వాగ్వివాదం జరగడం, పోలీసుల నుండి అవసరానికి మించిన బలప్రయోగం చోటుచేసుకుందని తేలింది.

## పోలీసులపై చర్యలు:

ఈ ఘటనపై బాధితుడికి న్యాయం చేయడమే లక్ష్యంగా, విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు ఆకాష్, అజయ్‌లపై ఛార్జ్ మెమో జారీ చేశారు. అలాగే వారిని స్టేషన్ విధుల నుంచి తొలగించి హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. ట్రైనీ ఎస్సై అగస్త్య భార్గవ్‌పై చర్యలు తీసుకునేందుకు మల్టీ జోన్ ఐజీపీకి నివేదిక పంపినట్లు కమిషనర్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు పట్టా పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా
ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం భువనగిరి పట్టణలోని పీకే ప్యాలెస్ లో భువనగిరి మున్సిపాలిటీ పట్టణం మండలానికి చెందిన 1200 ఇందిరమ్మ ఇండ్ల నిరుపేద లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఉండడానికి జాగా ఉండి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వము



ప్రవేశపెట్టారు ప్రతి ఒక్క నిరుపేద లబ్దిదారులకు ఇల్లు కట్టిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవే చచిస్తి, పోతం చిట్టి వెంకటేశ్వర్లు బిస్కుంట్ల సత్యనారాయణ ,హౌసింగ్ బోర్డ్ వార్డు అధ్యక్షులు మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అమనతుల్లా, నరేష్ బాలేశ్వర్, శేఖర్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

● సీఐ పందిరి పరుశురామ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.04) జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి రైల్వే స్టేషన్, బస్టాండ్, దేవాలయం, మసీద్, ఆర్టీసీ బసెస్ మరియు అత్యధిక జన సమూహం కలిగినా షాపింగ్ మాల్స్,మార్ట్ లు తదితర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ స్క్వాడ్ తో



తనిఖీలు చేస్తున్న సీఐ పందిరి పరశురామ్.కమిషనర్ ఆఫ్ పోలీస్,రాచకొండ జి.సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు జనసమూహం ఎక్కువగా ఉన్న ప్రతి చోట క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరిశీలిస్తున్నామని సీఐ పందిరి పరశురాం అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని మరియు ప్రజలకు భద్రత కల్పించేందుకు రాచకొండ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామనీ తెలిపారు..

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ.

జనసముద్రం న్యూస్ జూన్ 5 వీణవంక
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామంలో అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి ఇళ్ల పట్టాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో మొదటగా నిరుపేదలైన 9 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని,విడతల వారీగా అందరికీ అవకాశం వస్తుందని, ఎవరు అధైర్య పడద్దని రాకేష్ రెడ్డి తెలిపారు.ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని ఎలాంటి పైరవీలకు తావులేకుండా లబ్ధిదారులను ఎంపిక చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసారపు ప్రభుదాస్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్ ,యువ నాయకులు మద్దుల ప్రశాంత్



పటేల్, రవి,పరశురాం రెడ్డి, ఇసాక్,ఏసు రాజు, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలం భూ భారతి రెవెన్యూ సదస్సుల తేదీల ఖరారు

జనసముద్రం ప్రతినిధి పెద్దేముల్ (జూన్5)
5/6/2025 - గాజీపూర్, గిర్మాపూర్, 6/6/2025 - గొట్లపల్లి, మంబాపూర్, 9/6/2025 - ఇందూర్, నాగులపల్లి, 10/6/2025 - దుర్గాపూర్, ఖానాపూర్ 11/6/2025 - గోపాల్ పూర్, కందనెల్లి 12/6/2025 - హన్మపూర్, కొండాపూర్ 13/6/2025 - పాషాపూర్, మదనంతాపూర్ 16/6/2025 - పెద్దేముల్, మనసాన్పల్లి 17/6/2025 - రేగొండి, మారేపల్లి, 18/6/2025 - తిమ్సాన్పల్లి, రాంచంద్రపూర్ 19/6/2025 - రుక్మాపూర్, రాంపూర్ 20/6/2025 - రుద్రారం, తట్టేపల్లి 21/6/2025 - బైరంపల్లి ఈ విధంగా మండల్ భూ భారతి రెవెన్యూ సదస్సులను విభజిస్తూ రెవిన్యూ అధికారులు రెవెన్యూ సదస్సుల తేదీలను ప్రకటించారు.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 5)
తాండూర్ర్ నియోజకవర్గ వ్యాప్తంగ జరిగిన పలు వివాహది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభకాంక్షలు తెలిపిన తాండూరు బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి వీరితో పాటు తాండూరు మార్కెట్



కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి,బెన్నూర్ మాజీ సర్పంచ్ పటేల్‌రెడ్డి,చందు ముదిరాజ్,చెంగోల్ యువ నాయకుడు రాకేష్ తధితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దెముల్ మండల్ కోటిపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్5)
ఈరోజు వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని వారి నివాసంలో తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి గారితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దేముల్ మరియు కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కోటిపల్లి ఏఎంసీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి,పెద్దెముల్ మండల్



పార్టీ అధ్యక్షులు గోపాల్,యువ నాయకులు మహిపాల్ రెడ్డి,పీసీసీ మైనార్టీ కార్యదర్శి ఎండి రియాజ్,జిల్లా మహిళా కాంగ్రెస్,అధ్యక్షురాలు శోభారాణి,తట్టేపల్లి సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం,మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్,కోట్పల్లి బందప్ప,చెంగోల్ యువ నాయకుడు రాము యాదవ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభకాంక్షలు తెలియజేసారు.

# శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 5)
తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బోకే ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వీరితో పాటు వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



శోభారాణి,బషీరాబాద్ పిఏసిఎస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,తట్టేపల్లి సొసైటీ డైరెక్టర్ ఉప్పరిమల్లేశం,యువనాయకులు రుద్రారం మహిపాల్ రెడ్డి,గౌతాపూర్ రాస్నం మల్ రెడ్డి తధితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తారు

- **మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.04) జన సముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్ లో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సులో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నారు.జూన్ 13 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. రైతులు తమ సమస్యలను సంబంధిత ఫారాల ద్వారా అధికారులకు తెలియజేయవచ్చు. గ్రామస్తులు ఊరు దాటక్కర్లేదు. కాలు కదపక్కర్లేదు. రెవెన్యూ అధికారులే మీ గడప దగ్గరకు వస్తారు.భూ భారతితో మీ భూ సమస్యలను పరిష్కరిస్తారు.అవును..ఇవాల్టి నుంచి చలో పల్లెటూరు అంటోంది తెలంగాణ రెవెన్యూ డిపార్ట్మెంట్.ప్రజల దగ్గరకే రెవెన్యూ అధికారులు వెళ్లి,భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు తీసుకుంటారు.మంగళవారం రోజున నుంచి తెలంగాణ వ్యాప్తంగా భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది.అంతకు ముందున్న ధరణి స్థానంలో భూ భారతి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ సర్కార్.ఇప్పటికే 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించారు.ఇక ఇవాల్టి నుంచి ఈ నెల 20 వరకు ప్రజల దగ్గరకే రెవెన్యూ వ్యవస్థ కదిలి వెళ్తుంది.ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు.అధికారులు ఆగస్టు 15 నాటికి ఆ సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తారు.ఇక దీని కోసం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తారు.గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తారు రెవెన్యూ అధికారులు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా ఉమ్మడి గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు.భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జూన్ 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు నాగరాజు, వెంకటేష్, రేసు లక్ష్మ రెడ్డి, నాయకులు శేఖర్, రాజి రెడ్డి,రాం రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, లింగం, మహేష్, సుధాకర్, నాగులు, యాదగిరి, స్వామి, వెంకట్, వినోద్, నర్సింహా, ఆంజనేయులు, డిప్యూటీ ఎమ్మార్వో, అధికారులు, ప్రజా ప్రతినిధులు ,రైతులు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సభకు వేలాదిగా తరలివచ్చి విజయవతం చేయండి

- **ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య**

**జన సముద్రం న్యూస్ జూన్ 5:**





యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని, ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ,ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని, ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు.ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యే తో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలపడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి తెర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 183 కోట్లతో, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100కోట్లతో , సి ఆర్ ఆర్ ఎం ఆర్ ఆర్ ఆర్ అండ్ బి- నిధులు 80 కోట్ల రూపాయల తో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో, వేర్ హౌస్ గోదాముల 20 కోట్లతో, కొలనుపాక, కాల్వపల్లి, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో, అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు ,ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఆరంభ పూజలు

- **గ్రామాల్లో పేదల కళ్ళల్లో వెల్లి విరస్తున్న ఆనందం**
- **22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్లు**

**జన సముద్రం న్యూస్, కోహెడ, జూన్ 4:**



(కోహెడ ప్రసాదరావు) పేద ప్రజలకు ఇండ్లు నిర్మించుకోవడానికి గాను ఐదు లక్షల ఆర్థిక సహాయం తో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ కావడంతో లబ్ధిదారులు శంకుస్థాపనల పూజలతో బిజీ అయిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సుమారు 22 వేల కోట్ల రూపాయల తో ఇంకో ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించేందుకు నిర్ణయించి తొలుత ఏప్రిల్ 14 న ప్రారంభించింది. ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గంలో 3500 ఇండ్లు కేటాయించారు. గత నాలుగైదు రోజుల క్రితం కోహెడలో ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించడానికి గాను రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసిన సందర్భంగా లబ్ధిదారులకు ఇంజూరీ పత్రాలను అందజేయడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. 4 00చదరపు గజాలు తగ్గకుండా 500 చదరపు గజాలు మించకుండా వంటగది బెడ్ రూమ్ హాల్ టాయిలెట్ లతో సహా నిర్మించుకోవాలని అధికారులు ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గ్రహ నిర్మాణ సమయంలో బేస్మెంట్ వరకు నిర్మించిన పక్షంలో లక్ష రూపాయలు, స్లాబ్ వరకు నిర్మించిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షల రూపాయలు, చివరి లక్ష రూపాయలను, ద్వారములను, విద్యుత్ సౌకర్యం తర్వాత కల్పించిన తర్వాత అందజేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 5 నుండి 8 తేదీ వరకు మంచి రోజులు ఉండడం, ఆ తర్వాత మూడం ఆరంభం కానుండడంతో శంకుస్థాపనలు చేసేందుకు లబ్ధిదారులు త్వర పడుతున్నారు. తొమ్మిదవ తేదీలోగా పనులను ఆరంభించాలని అధికారులు సూచిస్తుండడంతో, ఇంట్లో మంజూరైన లబ్ధిదారులు తమ పేరున ఏ రోజు బాగుందో తెలుసుకోవటానికి పండితుల వద్ద వెళ్లి ముహూర్తాలు నిర్ణయించుకుంటున్నారు. పలు గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్ల శంకుస్థాపన పూజలతో గ్రామాల్లో హడావుడి నెలకొంది. పేద ప్రజల్లో ఎన్నో రోజులుగా ఎదురు చేస్తున్న తమ ఇండ్ల కల సాకారం కాబోతుందని ఆనందపడుతున్నారు.

# మాదాసు శంకర్ గౌడ్ ఘనంగా సన్మానం..

- **యాదాగిరిగుట్ట రూలర్ సిఐగా పదవి బాధ్యతలు తీసుకున్న శంకర్ గౌడ్..**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



యాదగిరిగుట్ట రూరల్ సి.ఐ మాదాసు శంకర్ గౌడ్ గారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి పట్టణ యువకులు భువనగిరి పట్టణంలో ఎస్సై గా బాధ్యత స్వీకరించి శాంతి భద్రతలకు ఎలాంటి విగతం కలువకుండా సీఐ ప్రదోన్నతి పోద్దిన గొప్ప ఆఫీసర్ గ శంకర్ సార్ రానున్న రోజుల్లో మరెన్నో పదవులు రావాలని కోరుకుంటున్నా భువనగిరి పట్టణ మేడి కోటేష్ దండు నరేష్ కలకొండ రాము బూరుగు మణికంఠ గౌడ్ యాకరి శ్రీశైలం కాషాపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్.. మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

**జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్:**



డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత రెడ్యానాయక్‌పై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. రెడ్యానాయక్‌తో సహా 17 మందిపై కేసులు పెట్టారు. సోమవారం డోర్నకల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలోనే పోలీసులు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే కారణంతో డోర్నకల్ పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా సోమవారం నాడు డోర్నకల్ పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ర్యాలీ నిర్వహించారు. దీంతో డోర్నకల్‌లో ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రెండు పార్టీల్లోని నేతలనూ నియంత్రించేందుకు పోలీసులు ఇబ్బంది పడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల ఘర్షణతో డోర్నకల్ నియోజకవర్గం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. పోలీసుల సూచనలు అతిక్రమించడంతో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైందని డోర్నకల్ పోలీసులు తెలిపారు. విచారణ అనంతరం మరికొంతమందిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. పోలీసు కేసులతో డోర్నకల్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రతిఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తర్వాత అందరి సంగతి తెలుస్తానని రెడ్యానాయక్ కాంగ్రెస్ నేతలను హెచ్చరించారు. రాజకీయ కక్షల్లో భాగంగానే తమ పార్టీ నేతలపై పోలీసులు కేసు పెట్టారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. తమ నేతలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. అయితే ఇలాంటి పరిణామాలు ఇంకా కొనసాగితే డోర్నకల్ రాజకీయాలు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు.

# తుమ్మనపల్లిలో దశాబ్దాల కలను నెరవేర్చిన యువనేత వొడితల ప్రణవ్ బాబు

- **స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో శ్రీకారం - గ్రామస్థుల నుంచి అభినందనలు**

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్, జూన్ 5**





హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు తుమ్మనపల్లి గ్రామ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చారు. గ్రామంలో చాలా కాలంగా స్మశాన వాటిక లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రణవ్ బాబు స్వయంగా రంగంలోకి దిగారు.తాజాగా గ్రామస్థులు అందించిన వినతిపత్రం ఆధారంగా తుమ్మనపల్లికి వచ్చిన ప్రణవ్ బాబు స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం, ఆలస్యం లేకుండా స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో పనులకు శ్రీకారం చుట్టారు.ప్రణవ్ బాబు తీసుకున్న ఈ సమర్థ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదు. కానీ ప్రణవ్ బాబు మాట ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించడం చూసి గౌరవంగా అనిపిస్తోంది. ఇలాంటి నాయకుడు మాకు ఇప్పటివరకు కనిపించలేదు అంటూ వారు ప్రశంసలు కురిపించారు.గ్రామ అభివృద్ధికి ప్రణవ్ బాబు చేసిన ఈ కృషి స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది. ప్రజల మద్దతుతో ముందుకెళ్తున్న యువనేతగా ప్రణవ్ బాబు మరోసారి నిరూపించుకున్నారు.

# గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి




- **ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొన్నం అనుఫ్**

**జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్ 4:**

ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో వీరనారాయణపూర్ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొన్నం అనుఫ్ గ్రామ కార్యదర్శి, శ్రీనాథ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగిటి ఇంద్రసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ. సుమన్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పుల్లూరి నర్సింగారావు, మండ, ఆనందం, చదిరం రాజు, చదిరం, జ్యోతి, మండ, దివ్య, వంగ నితిన్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మండ, స్వరూప, చదిరం, రమా, గిన్న రపు హేమ, చదిరం, ఇందిర. భాషబత్తిని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం - బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు తాండ్ర నరేష్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 5)**



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టికి నిదర్శనం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం తద్వార నిరుపేదలకు ప్రతి మూడు నేలలకు ముందుగానే రేషన్ బియ్యం అందించడం జరుగుతుందని రాబోయె వర్షకాలంలో విపత్తుల వల్ల నిరుపేదలు ఆకలితో అలమటించకుండ ఈ పథకాన్నీ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని తాండుర్ పట్టణ బిజెవైఎం అధ్యక్షుడు తాంద్ర నరేష్ పెర్కొన్నారు. పేదలు దేశవ్యాప్తంగా అమలవుతున్న ఈ పథకాన్ని వినయోగించుకోవాలని కోరారు.

# యోగాతో శారీరక రుగ్మతలు దూరం

- ప్రతీ ఒక్కరూ యోగాసనాలు వేయాలి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్
- మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు చేయాలి
- స్థానిక ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్
- యోగాసనాలు వేసిన కలెక్టర్, ఎమ్మెల్యే






**కదిరి,జన సముద్రం న్యూస్,జూన్ 4 :-** ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరం అవుతాయని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.బుధవారం ప్రముఖ పర్యాటక ప్రదేశం కదిరి యోగాంధ్ర లో భాగంగా కదిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వద్ద తేరు బజారు లో పర్యాటక శాఖ యోగాదినోత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాతో శారీరక రుగ్మతలు దూరం మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు వేయాలన్నారు. ప్రతీరోజు యోగా చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఇంటి వద్ద లేదా పార్క్ వద్ద ప్రతీ రోజు యోగాసనాలు వేసుకోవచ్చన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొననున్న కార్యక్రమం లో 5 లక్షల మందితో నిర్వహించనున్నట్లు వివరించారు. మే 21 వ తేదీన పుట్టపర్తి నుండి యోగాంధ్ర ప్రారంభిండం జరిగిందని,ఇటీవల చారిత్రక ప్రదేశమైన పుట్టపర్తి నందు రెండు వేల మందితో యోగాసనాలు చేయించినట్లు వివరించారు.శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మనస్సు, శ్వాస,వ్యాయామమే యోగా అన్నారు.అటువంటి యోగాని ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. తద్వారా ఆసుపత్రులలో రోగులసంఖ్య కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. ఇన్స్ట్రక్టర్గా నారాయణ, నారాయణమూర్తి వ్యవహరించారు. మాజీ ఎమ్మెల్యే ఏం.ఎస్.పార్థసారథి గారు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా బహుద్దీన్, మున్సిపల్ చైర్మన్ లు,సెగు సుధారాణి బాబయ్య,రాజశేఖర్ ఆచారి, ఈ కార్యక్రమంలో ఆర్డీవో శర్మ, టూరిజం అధికారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలి..

- మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసీన గిరిజన సంగం నాయకులు.



**జనసముద్రం న్యూస్.జూన్ 4.దామరచర్ల మండలం.** ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లు విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు,గిరిజన సంగం నాయకుల ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందచేసారు,ఇట్టి సందర్భంగా ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ 93వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (5) ప్రకారం ప్రైవేట్ రంగంలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్ అమలు చేయడం కోసం స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం వలన దళిత గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలు ప్రభుత్వం నుంచి అనుమతులను పొంది ప్రజల యొక్క వనరులను ఉపయోగించుకుని ధనార్జన ధ్యేయంగా కోట్లాది రూపాయలు లాభాలు గడుస్తున్నారె తప్ప సమాజ అభివృద్ధికి ఉపయోగపడుతున్న దాఖలాలు ఎక్కడ కనబడం లేదని అన్నారు,జార?ండ్,మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో విద్యాహక్కు చట్టం అమలు జరుగుతుందని మన రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు,లేని పక్షంలో పెద్ద ఎత్తున చైతన్యపరిచే కార్యక్రమాలు చేసి విద్యాహక్కు చట్టం అమలు అయ్యేంత వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గణేష్, తరుణ్, లక్ష్మణ్, రమేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం కాదు... ప్రజాతిర్పు దినం...

- బిజెపి నాయకులు షేక్ సమివుల్లా



**కదిరి,జన సముద్రం న్యూస్, జూన్ 4 :-** ప్రజా తీర్పుదినం, వెంటిలేటర్ పై ఉన్న ఆంధ్రరాష్ట్రం పునర్జీవం పోసుకున్న రోజు..ప్రజా తీర్పు దినాన్ని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు దినంగా జరుపుకోవడం హాస్యాస్పదం,అవమాన కరం అని బిజెపి నాయకులు శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమివుల్లా అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దినాన్ని... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజుగా..ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకు పోయిన రోజుగా..అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజుగా..గూండా యిజానికి చరమగీతం పలికి ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజుగా మన రాష్ట్రాన్ని రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా వదిలేసిన పాలకుల చెర నుండి,దేశం గర్వించే విధంగా రాజధాని ని నిర్మించే నాయకులకు అప్పగించిన రోజుగా ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజుగా నియంత పాలనలో గాయపడ్డ రాష్ట్రాన్ని ఎన్ డి ఏ కూటమి పాలకుల చేతిలో పెట్టి సంక్షేమం,అభివృద్ధి,సుపరిపాలనకు నాంది పలికిన రోజుగా కమలనాథుల మద్దతుతో,పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలతో ఆంధ్రరాష్ట్రం గెలిచిన రోజుగా అభివర్ణించారు.ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తూ ప్రజల ఆశలు,ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పట్టాలెక్కించాం.రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నామని,వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన రాష్ట్ర ప్రజలకు,ఎన్ డి ఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు, ధన్యవాదాలు తెలియచేశారు.

## మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు.

- ...నిరసనలో పాల్గొన్న మాజీమంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్





**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూన్ 4 :-** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ,మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పాల్గొన్నారు.వీరితో పాటు వేలమంది వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గణేష్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ప్లకార్డులు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసం గురించి వివరిస్తూ నినాదాలు చేశారు.కలెక్టరేట్ చేరుకున్న వీరు రోడ్డుపై బైఠాయించి కూటమి ప్రభుత్వాని కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, మాలగుండ్ల శంకర్ నారాయణ,గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ...సూపర్ -6 పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావుకే చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడని, ప్రజలకు పొడవడం ఒక పెద్ద విషయమా అంటూ ఏద్దేవా చేశారు. రైతులకు ఖరీఫ్ సీజన్ మొదలైన కూడా విత్తన పంపిణీ చేయకుండా మోసం చేస్తుందన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా,వైయస్సార్ చేయూత,నాడు నేడు వంటి పథకాలను పూర్తిగా తీసివేసి ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో అరాచక పాలన మొదలైందని ప్రజల నుంచి ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి అన్నారు.రానున్న 2029 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావడం ఖాయమని,వైయస్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నలమూలల నుంచి భారీ సంఖ్యలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినంకు అనుమతి లేదు.

- మాచర్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు దినం కార్యక్రమం.



**జన సముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 4.** మాచర్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రమా , పిన్నెల్లి వెంకటరామిరెడ్డి స్వాతి , నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు పూనూరి గౌతమ్ రెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు పార్టీ కార్యాలయంలో నుంచి నాయకుల్ని కార్యకర్తలని బయటికి రానివ్వకుండా అడ్డుకున్న పోలీసులు మాచర్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారీగా పోలీసుల మోహరింపు ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రామా , నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకులు పూనూరి గౌతమ్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ఇచ్చిన మోసపూరిత హామీలు రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని దావానంలా దహిస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు అక్రమ కేసులతో వైసీపీ కార్యకర్తలని, నాయకులని వేదిస్తున్నారని, ఇలాంటి ఉడత ఊపులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ వైఫల్యలపై ఇలాంటి నిరసన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్



**కదిరి,జన సముద్రం న్యూస్, జూన్ 4:-** మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు స్ఫూర్తి తో తలుపుల మండలం పెద్దన్నవారి పల్లి పంచాయతీ సంగటి వారి పల్లి గ్రామం నుంచి ప్రారంభించి వేముల గొంది,ఎస్.వడ్డిపల్లి,కొటాల, మైరాడ,పెద్దన్నవారిపల్లి గ్రామాల్లో,ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిపై కదిరి ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి గ్రామాల వారిగా చేస్తున్న కార్యక్రమాలపై వివరిస్తూ,ప్రజల నుంచి తమ దృష్టికి వచ్చిన పిర్యాదులు,సమస్యలపై ఇంటి ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలకరిస్తూ ప్రజల కష్ట నష్టాలను అడిగి తెలుసుకుంటూ పరిష్కారం అయ్యే దిశగా అధికారులకు ఆదేశించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో తలుపుల మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కదిరిలో వెన్నుపోటు దినం వైసీపీ నిరసన ర్యాలీ




**కదిరి, జన సముద్రం న్యూస్, జూన్ 4:-** వైసీపీ నిరసన ర్యాలీ వెన్నుపోటు దినం కార్యక్రమం లో భాగంగా బుధవారం వైసీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున పురవీధుల గూండా ర్యాలీతో నినాదాలు చేశారు.అనంతరం స్థానిక కదిరి తహసిల్దార్ కు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతిపత్రం ఇచ్చి విలేకరుల సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూటం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే ప్రజలను నెరవేర్చాలని అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెక్కిన చంద్రబాబు మర్చిపోయాడెమో ఇచ్చిన హామీలను గుర్తు చేసుకొని హామీలను తొందరగా నెరవేర్చాలని పూల శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి,వెన్నపూస రవీంద్ర రెడ్డి ,అత్తర్ చాంద్ భాష,వైసీపీ ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు వైసిపి కుటుంబ సభ్యులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు.



**జన సముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 4.** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం , మాచర్ల మండలం నందుగల ప్రపంచ పర్యాటక కేంద్రం అనుపు ప్రాంతంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు. కార్యక్రమం అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాలలో ఆకస్మికంగా పలు ప్రభుత్వ కార్యాలయంలో సందర్శించడం జరిగింది. తనిఖీ లలో భాగంగా వెల్దుర్తి మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీలు నిర్వహించి అధికారులతో మాట్లాడారు. అనంతరం వెల్దుర్తి మండలంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పి జి ఆర్ ఎస్ వినతులను పరిశీలించి అర్జీదారులతో స్వయంగా వారి సమస్యలను విని పలు సూచనలు చేశారు. అనంతరం మాచర్ల మండల పరిధిలోని రాయవరం గ్రామంలో రీ సర్వే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తో పాటు ఆర్డిఓ, మాచర్ల ఎమ్మార్వో బి. అరుణ్ కుమార్ ఇతర రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బెంగళూరు-విజయవాడ హైవే ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**కోడూరు,జన సముద్రం న్యూస్ జూన్ 4:-** బెంగళూరు నుండి విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం బెంగళూరు- విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే ప్యాకేజీ 1 పనులను పరిశీలించారు.కోడూరు తోపు వద్ద ఎన్ హెచ్ -44 జంక్షన్ సమీపంలో,ఎన్ హెచ్ -544జీ లో కి.మీ.0o280 వద్ద ట్రంపెట్ స్థానాన్ని కలెక్టర్ పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో పనులు వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు.ఈ ప్రాజెక్ట్ బెంగళూరు మరియు విజయవాడ మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది,ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది, మరియు ఆర్థిక వృద్ధికి సహాయ పడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి విజయం సాధించి ఎడాది అయిన కారణంగా కేక్ కటింగ్ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 5**
లక్కిరెడ్డిపల్లి మండలం దీన్నే పాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాయచోటి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయం సాధించి ఎడాది పూర్తి చేసుకున్న కారణంగా దీన్నే పాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు మాట్లాడుతూ మనరాయచోటి నియోజకవర్గం లో గత 20 సంవత్సరాల నుంచి టిడిపి అభ్యర్థి విజయం సాధించలేదు 2024 లో



జరిగిన ఎన్నికల్లో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి తరపున విజయం సాధించాడు ఈ విజయం పార్టీ కార్యకర్తలు సాధించిన విజయం గత ఐదు సంవత్సరాల పరిపాలనలో, హత్యా రాజకీయాలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నోచుకోకపోవడం, టిడిపి కార్యకర్తలను బాగా ఇబ్బంది గురి చేయడం, వైసీపీ నాయకులకు నోటికి అదుపు లేకపోవడం ప్రజల ఆగ్రహానికి గురై గత ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపిన రోజు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు, ప్రజల ఉద్యమంల ఓటేసి గెలిపించిన రోజు, అరాచక పాలన పోయిన రోజు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రోజు, అన్నింటికీ మించి మన మండిపల్లి రాముడు గెలిచిన రోజు కారణంగా ఈ సంబరాలు చేసుకుందామని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో కొలిమి పకీరయ్యతోపాటు టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, ఓబులేసు, ఆదినారాయణ, సి.ఎల్ రాజు ఆంజనేయులు,రంగన్న, సుబ్బరాయుడు, చిన్న రెడ్డయ్య,సంజీవ రాజు గంగరాజు, శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను నమ్మించి.. నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

- సూపర్ సిక్స్ తక్షణమే హామీలు అమలు చేయాలి...
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి




**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 5**
ప్రజలను నమ్మించి కూటమి ప్రభుత్వం నట్టేటముంచిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం మీడియాతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అప్పులు చేసిందని చెప్పిన చంద్రబాబు ఆయన హయాంలో ఎన్ని అప్పులు చేశాడో ఆధారాలతో నిరూపిస్తే మాపై ఎదురుదాడులు చేస్తున్నారన్నారు. ఈ ఒక్క సంవత్సరంలోనే 1,51,604 కోట్లు చంద్రబాబు అప్పులు చేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి తన ఐదు సంవత్సరాల కాలంలో మూడు లక్షల 44 వేల కోట్లరూపాయల అప్పులు చేసి పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించారన్నారు. ఒక్క సంక్షేమాన్ని కూడా అమలు చేయకుండా రూ 1.50 లక్షల కోట్లు అప్పు చేసి ఎంచేద్దాం.. చూస్తే భయమేస్తోందని మాట్లాడటానికి చంద్రబాబుకు సిగ్గుండాలన్నారు. సంక్షేమానికి మంగళం కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు మంగళం పాడిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకూ రూ.20 వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు ఇస్తామన్నారు. పద్దెనిమిదేళ్లు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద రూ.1,500 ఇస్తామన్నారు. ఈ హామీకి అతీగతీ లేదు.ఉచిత బస్సు ఊసే లేదు.ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం, లేదా ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు.50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, మైనార్టీలకు నెలకు రూ.4 వేల పెన్షన్, ఆరోగ్య ఆసరా అం దడం లేదు. పెళ్లికానుక, చంద్రన్న బీమా, రూ.లక్ష వరకూ వడ్డీ లేని రుణాలు అందించడం లేదన్నారు. అన్నింటా మోసమే.. రైతులను ఆదుకోవడం లేదు. దేశానికి వెన్నెముకగా నిలిచే అన్నదాతలను నిలువునా మోసం చేశారు. రైతు భరోసా, ఉచిత పంటల బీమా, ఈ–క్రాప్, మద్దతు ధర వంటివేవీ వారికి ఇవ్వడం లేదు. 'పానశాలలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ పాఠశాలలపై పెట్టడం లేదు. ఫీజు రీయిం బర్స్మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. విద్యా రంగం పూర్తిగా నాశనమైంది. ఆస్పత్రులపై చిన్న చూపు చూడటంతో ప్రభుత్వ వైద్య సేవలు అంతం త మాత్రంగానే అందుతున్న దుస్థితి. సంపద సృష్టి పేరుతో ప్రజలపై భారాలు మోపడం పరిపాటిగా మారింది. ఇప్పటికే విద్యుత్ బిల్లుల షాక్ తగిలింది. పట్టణాల్లో ఇంటి పన్నులు పెంచారు.గ్రామ స్వరాజ్యానికి ఊపిరులూదిన సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారథులుగా నిలిచిన వలంటీర్ వ్యవస్థను రద్దు చేశారని శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఒక సంవత్సర కాలంలోనే 99 శాతం హామీలను అమలు చేశారన్నారు. మహిళలకు రుణమాఫీ చేయూత, ఈబీసి నేస్తం, కాపు నేస్తం, విద్యార్థులకు ఫీజు రీయబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను అందించారన్నారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదు. ఒకటో తేదీ వచ్చిందంటే 'అవ్వా.. తాతా..' అనే పిలుపు వినిపించడం లేదు. వారికి భరోసా ఇచ్చే మనుషులు ఇంటికి రావడం లేదు. ఇప్పుడు ఒకటో తేదీ వస్తోందంటే వారిలో ఆందోళన మొదలవుతోంది. ఆబద్ధాల కోటపై పాగా ఎగరేసిన కూటమి ప్రభుత్వం అధి కారం చేపట్టిన తొలి అడుగులోనే అవ్వాతాతలపై కక్ష కట్టారు..సీఎంగా వైఎస్ జగన్ ఉన్న సమయంలో రాజకీయాలకు అతీతంగా పింఛన్ల పంపిణీ జరిగింది. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, సర్పంచ్, జెడ్పీటీసీ, ఎం పీటీసీ.. ఇలా ఎవరికీ సంబంధం లేకుండా వలంటీర్లు నేరుగా కోడి కూయకముందే తమ పరిధిలో మ్యాపింగ్ అయిన ఇళ్లకు వెళ్లి లబ్దిదారులకు పింఛను అందించేవారు. తెల్లవారు జామునే తమ ఇంటివద్దకు పింఛను డబ్బులు చేరడంతో అవ్వాతాతలు ఎంతో సంతోషించేవారు.సంవత్సర కాలంలో రైతులకు మహిళలకు విద్యార్థులకు యువతకు అన్ని వర్గాల వారిని ఏ ఒక్క సంక్షేమం ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచాడు. చంద్రబాబు చరిత్ర వెన్నుపోటు చరిత్ర అని, నాడు సొంత మామను వెన్నుపోటు పొడిచాడు, నేడు రాష్ట్ర ప్రజల ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలి... ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చెయాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రాయలసీమకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. కర్నూలు లో హైకోర్టు, లా యూనివర్సిటీ ని తరలించారన్నారు.

## మీరు వచ్చినప్పుడు మేము డీజిల్ పెట్రోల్ కొట్టం: పి.ఎస్. ఎన్. రెడ్డి ఫిల్లింగ్ స్టేషన్, బసినికొండ, మదనపల్లి

- మాకు నిద్ర వస్తుంది
- ఉచిత గాలి నింపం
- నీకు దిక్కు వున్న చోట చెప్పుకో
- రైతు కు ఎలాగూ కనీసమద్దతు ధర లేదు, కనీసం తెల్లవారి 5 గంటలకు కూడా డీజిల్ అందకుంటే ఎలా

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 05:–**
మేము మీరు వచ్చినప్పుడు డీజిల్ కొట్టం, మాకు నిద్ర వస్తుంది సూర్యుడు వచ్చాక రాపో అంటూ ఒక రైతు కు పి.ఎస్. ఎన్. రెడ్డి ఫిల్లింగ్ స్టేషన్, బసినికొండ, మదనపల్లి యాజమాన్యం సమాధానం ఇచ్చాడు. స్థానిక బసినికొండ బైపాస్ రోడ్ మరియు జాతీయ రహదారి 219 లో ఒక హిందూస్తాన్ పెట్రోల్ మరియు భారత్ పెట్రోల్ పంపులు వున్నాయి. ఈ పుంపులు ఇటు నిమ్మనపల్లి అటు బోయకొండ, పుంగనూరు వెళ్లే వాళ్లకు ఇదే దిక్కు, సమీపంలో 20 కిలోమీటర్లు దూరం లో ఏవి లేవు. రైతు కు ఉదయం 4 గంటలకే పని మొదలు అవుతుంది. అది ఇప్పుడు



టమోటో సీజన్ మదనపల్లి మార్కెట్ ఉదయం మొదలవుతుంది. ఏదయినా అనుకోకుండా వెహికల్ లో ఇందనం ఆయుపోతే టమోటో మార్కెట్ కి లేటుగా వెళితే ఆ రైతుకు టమోటో అమ్ముడు పోయేదియేలా. ఇంకా ఉదయం సీమ్స్, వెల్లూరు కు ఎంతో మందికి రోగుల వెళ్తుంటారు, అలాంటప్పుడు పెట్రోల్, డీజిల్ కోసం ఇక్కడ యాజమాన్యం నిద్ర లేచేవరకు పడిగాపులు కాయాలి. జూన్ 3 న ఉదయం 4:45 కి ఒక రైతు గోపాల్ రెడ్డి తన ట్రాక్టర్ కి డీజిల్ కోసం పి.ఎస్. ఎన్. రెడ్డి ఫిల్లింగ్ స్టేషన్, బసినికొండ, మదనపల్లి (హిందూస్తాం పెట్రోల్ పంప్) వెళ్ళాడు. లోపల ఇద్దరు ఉద్యోగులు బాగా నిద్రపోతున్నారు, కాలింగ్ బెల్ కొట్టి డీజిల్ కొట్టమని అడగగా మాకు నిద్ర వస్తుంది ఉదయం 6 గంటలకు రా అని చెప్పు, వేరే పక్కు తిరుకుని పడుకున్నాడు. అన్నా టమోటా ట్రోలీ ని మార్కుట్ కి తీసుకెళ్లాలి అని ఎంత బతిమలాడినా వినుపించుకోలేదు, పైగా డిస్టర్బ్ చేస్తున్నావని ఎదురు దాడి కి దిగారు. తర్వాత చేసేది ఏమిలేక, శ్రీకృష్ణ దేవరాయలు సర్కిల్ లోని భారత్ పెట్రోల్ పంప్ కి వెళ్లిన అక్కడ ఇదే పరిస్థితి. అక్కడ వున్న ఓనర్ నెంబర్ కి కాల్ చేయగా, మా బంక్ లొ ఫిల్లింగ్ ఎంప్లాయ్ లేడు అని సమాదానం రాగా తిరిగి పి.ఎస్. ఎన్. రెడ్డి ఫిల్లింగ్ స్టేషన్ వచ్చి అక్కడున్న ముంబై మేనేజర్ కి కాల్ చేసి పిర్యాదు చేయగా, అతని నుంచి ఫోన్ వస్తే గబగబా లేచి అక్కడున్న వెహికల్ కి పెట్రోల్ పట్టారు. తర్వాత మా మీదే కంప్లైంట్ చేస్తావా అని దురుసుగా (నువ్వు ఎప్పుడు వస్తే అప్పుడు డీజిల్ పట్టం, మా ఇష్టం, మొబైల్ పగలకొడతాం అంటూ ఎదురు దాడికి దిగగా, ఆ రైతు లోకల్ మేనేజర్ కు ఫోన్ చేయగా డీజిల్ పట్టారు. ఎంప్లాయ్స్ పడుకోవడానికే రాత్రి షిఫ్ట్ కి వచ్చేది. యాజమాన్యం పనితీరు ప్రతి రోజు ఇలానే ఉందని అక్కడికి వచ్చిన వాహన దారులు అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం మేలుకొని స్టాఫ్ పనితీరు, ప్రవర్తన మార్చుకోవలని వాహనదారులు కోరుకుంటున్నారు. కంపెనీ వారు ఇలాంటి వారికి డీలర్షిప్ కాన్సల్ చేసి సరైన వారికీ ఇవ్వాల్సి ఉంది.

## ప్రత్యేక బృందం ద్వారా భారీగా మొబైల్ ఫోన్లు రికవరీ

- నెల వ్యవధిలో సుమారు 1 కోటీ 20 లక్షల రూపాయల విలువ గల 601 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి, భాదితులకు అందజేత.
- జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో -7వ విడత " మొబైల్ ఫోన్ల రికవరీ మేళా..
- మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 5**
అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 2024 నవంబర్ నుండి మే నెల 2025 వరకు 13 వందల మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు/ దొంగలించబడినట్లు ఫిర్యాదులు అందాయి. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ ఒక ప్రత్యేక బృందాన్ని 5/5/2025 వ తేదీన ఏర్పాటు చేశారు. కేవలం 1 నెల రోజుల వ్యవధిలో మొబైల్ ఫోన్ల ను అన్నమయ్య జిల్లా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎస్.మహమ్మద్ అలీ, మరియు టెక్నికల్ అనాలిసిస్ వింగ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి.జాన్ జోసఫ్ ఆధ్వర్యంలో.. సైబర్ క్రైమ్ సిబ్బంది మొబైల్ ఫోన్ల రికవరీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సంయుక్తంగా 601 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు, వాటి యొక్క విలువ సుమారు 1 కోటీ 20 లక్షల రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ తెలియజేశారు. ఇప్పటివరకు మొత్తం 7 విడతలలో 1627 మొబైల్ ఫోన్లను (వాటి విలువ సుమారు 3 కోట్ల 16 లక్షల రూపాయలు) రికవరీ చేయడం జరిగిందని, రికవరీ చేసిని మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయడం జరుగుతుందని, బాధితులు మొబైల్ పోయిందని కంప్లైంట్ చేసి ఉంటే, పోయిన మొబైల్ దొరికి ఉంటే వారికి సమాచారం ఇచ్చి పిలిపించి నిర్ధారించుకొని మొబైల్ అప్పగించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గ తెలిపారు. మొదటి విడత 109 ఫోన్లు విలువ 23 లక్షల రూపాయలు. రెండవ విడత 130 ఫోన్లు విలువ 26 లక్షల రూపాయలు. మూడవ విడత 165 ఫోన్లు విలువ 33 లక్షల రూపాయలు. నాలుగవ విడత 170 ఫోన్లు విలువ 30 లక్షల రూపాయలు. ఐదవ విడత 200 ఫోన్లు విలువ 44 లక్షల రూపాయలు.. ఆరవ విడత 252



ఫోన్లు విలువ 40 లక్షల రూపాయలు.. ఏడవ విడత ఈ రోజు 601 ఫోన్లు విలువ 1 కోటీ 20 లక్షల రూపాయలు మొత్తం నేటి వరకు 1627 మొబైల్ ఫోన్లు. వాటి విలువ సుమారు 3 కోట్ల 16 లక్షల రూపాయలు ఉంటుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీస్ ఎల్ఎంటిఎస్ వాట్సాప్ నెంబర్ 8688830012 కు హాయ్ అని మెసేజ్ చేసిన వెంటనే మీరు ఒక గూగుల్ లింకు ను రిసీవ్ చేసుకుంటారు. ఆ లింకును క్లిక్ చేసి మీ యొక్క వివరములు మరియు మీ మొబైల్ యొక్క ఐ ఎం ఈ నంబర్ లు మొదలగు వివరములను తెలియపరుస్తూ ఆ మొబైల్ ను కొన్న బిల్ పేపర్, లేదా మొబైల్ బాక్స్ ను మీరు అప్లోడు చేసి సబ్మిట్ చేయవలెను. లేదా CEIR https://www.ceir.gov.in/Home/index.jsp లింకును నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్ఐఆర్ కట్టకుండా, పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేశాం. భాదితులు పోగుట్టుకున్న మొబైల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వాటిని వెతికి సేకరించి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేకుండా బాధితులకు అందజేస్తున్నాం. ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞానం కొరకు, ఇతర అత్యవసర సమాచారం కోసం మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. చాలా సందర్భాల్లో ప్రజలు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటిలో వ్యక్తిగత, బ్యాంకు, ఇతర గోప్యమైన వివరాలు ఉండవచ్చు. నేరస్తులు వాటిని దుర్వినియోగ పరచవచ్చు. ఈ క్రమంలో ఏమి చేయాలో దిక్కు తోచలేని పరిస్థితుల్లో బాధితులు పోలీసు వారిని ఆశ్రయిస్తున్నారు. మొబైల్ ఫోన్ పోగుట్టుకున్నను లేదా దొంగలించబడినా తీసుకోవలసిన జాగ్రత్తలు. మీ యొక్క మొబైల్ నెంబర్ ను వెంటనే ఆలస్యం చేయకుండా బ్లాక్ చేయాలి. మీ యొక్క మొబైల్ పాస్వర్డ్ , ఫోన్ పే, గూగుల్ పే, పేటియం, మరియు ఇతర బ్యాంకు అకౌంట్స్ కు సంబంధించిన వివరాలను బ్లాక్ చేపించాలి. మొబైల్ ఫోన్ పోగుట్టుకున్నను లేదా




దొంగలించబడినా మీరు వెంటనే అన్నమయ్య జిల్లా ఎల్ ఎం టి ఎస్ వాట్సాప్ నెంబర్ 8688830012 కు గాని లేక సి ఇ ఐ ఆర్ పోర్టల్ నందు మీరు కంప్లైంట్ రైజ్ చేయవలెను. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయరాదు, అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనుగోలు చేయాలి. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు.. అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించాలి. ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నను లేదా దొంగలించబడిన వాటి కోసం జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బృందాలు. ఆంధ్రప్రదేశ్ తో పాటు, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిస్సా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా మొబైల్ ఫోన్ల ను రికవరీ చేయడం జరిగింది. బాధితులకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల ను అప్పగిస్తారు. చాలా సందర్భాల్లో పోగొట్టుకున్న వారి కొన్ని మొబైల్ ఫోన్ల లో ఎటువంటి అత్యవసర సమాచారం కోల్పోకుండా డాటా తో కూడిన మొబైల్ ఫోన్ల ను బాధితులకు అందజేయడం జరిగింది. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు, మొబైల్ ఫోన్లు రికవరీ చేసి వారికి అందజేయడంతో బాధితులు జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారికి, అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగానికి కృత్షతలు తెలిపారు. మొబైల్ ఫోన్ల ను రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎస్.మహమ్మద్ అలీ, టెక్నికల్ అనాలసిస్ వింగ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి.జాన్ జోసప్, సైబర్ క్రైమ్ సిబ్బంది, మొబైల్ రికవరీ బృందాలను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బందికి రివార్డ్స్ ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు. పి . రాజా రమేష్, కె.రాజారెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ యం. తులసీరాం, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు మధు, రాఘవ రెడ్డి , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, శంకర మల్లయ్య , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, పెద్దయ్య, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీన్నే పాడులో యోగాంధ్ర కార్యక్రమం


- యోగా వలన మానసిక ఆనందంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుంది
- మండల తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య
- యోగా వలన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి
- టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 5**
లక్కిరెడ్డిపల్లి మండలం దున్నిపాడు గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమం సచివాలయం వద్ద గ్రామ ప్రజలతో కలసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు జరిపారు ఆంధ్ర ప్రదేశ్ ను యోగాంధ్ర ప్రదేశ్ గా కూటమి ప్రభుత్వం మారుస్తుంది రాష్ట్ర మొత్తం జిల్లా, మండల స్థాయిల్లో ఉద్యోగులను ఇంటింటికి పంపించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది ఆసక్తి ఉన్న యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి రోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు స్థానిక శిబిరాలలో యోగా కార్యక్రమాలు జరుపుతున్నారు మండల స్థాయిలో శిక్షణ పొందినటువంటి వ్యక్తులను మరియు సచివాలయం సిబ్బందిని పల్లెల్లో యువతకు శిక్షణ ఇప్పిస్తున్నారు తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్ మాట్లాడుతూ రోజు యోగా చేయడం వలన మానసిక ఆనందంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని శరీరాకృతి బాగుంటుందని శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలకు దూరంగా ఉండొచ్చు అని, ఆరోగ్య సమస్యలు కూడా రావని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పక్క వీరయ్య , టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, ఓబులేసు, ఆదినారాయణ సంజీవ రాజు సీ యల్ రాజు,శ్రీనివాసులు,నాగరాజు, గంగరాజు, విజయభాస్కర్, సుబ్బారాయుడు, రంగన్న, ఆంజనేయులు చిన్నారెడ్డెయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మదనపల్లె పుంగనూరు రోడ్డులో రోడ్డు ప్రమాదం

- గుర్తుతెలియని స్కూటర్కు అక్కడికక్కడే మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 05:–**
మదనపల్లి –పుంగనూరు రోడ్ లొ గుర్తుతెలియని స్కూటర్ లారీ ఢీ కొని గుర్తు తెలియని యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన విషాదకర సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లి మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు. సుమారు 23 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని యువకుడు మదనపల్లి పుంగనూరు రోడ్డు లోని డ్రైవర్స్ కాలనీ వద్ద లారీ ఢీ కొట్టి అక్కడికక్కడే దుర్భరణం చెందాడు. మృతుడు ఎవరనేది ఇంకా తెలియ రాలేదు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు బసిన కొండకు చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బౌద్ధ విశ్వవిద్యాలయం నందు యోగాంధ్రను నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు.

**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో), జూన్ 5:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని అనుపు అనే ప్రాంతంనందుబుధవారంనాడుది.04.06.2025 రోజున యోగాంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మాచర్ల తాసిల్దార్ బి. అరుణ్ కుమార్ ప్రపంచ పర్యాటక కేంద్రమైన అనుపు ప్రాంతంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు యోగ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ అనుపు ప్రాంతం యొక్క విశిష్టతను తెలిపారు. అనుపు అనేది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్లోని నాగార్జునసాగర్ నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక పురాతన బౌద్ధ ప్రదేశం . నాగార్జునసాగర్ ఆనకట్ట పునర్నిర్మాణ సమయంలో ఏర్పడిన ఒక పురాతన బౌద్ధ విశ్వవిద్యాలయం అని తెలిపారు.





ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు మరియు వైద్య సిబ్బంది , పోలీసు అధికారులు సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమం లో పాల్గొన్న వారితో నాగార్జున డంప్ పైన నుండి బెలూన్స్ ను వదలడం జరిగింది. యోగ కు పాల్గొన్న వారికి మెట్టు గోవిందరెడ్డి యోగ మ్యాట్స్ ను జిల్లా అధికారులకు తదితరులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది.

# చరిత్రలో నిలిచిపోయేలా జిజేసి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తాం

## మల్లాది వాసు మరియు మీడియాతో ఆర్గనైజింగ్ కమిటీ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 05.**
మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాలేజీలో చదువుకున్న పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ ఆదివారం
ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 1970లో మధిర జూనియర్ కాలేజీ నిర్మాణం జరిగిందని ఈ కాలేజీలో 17 వేల నుండి 20వేల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించినట్లు వారు తెలిపారు.
ఈ కళాశాలలో చదివిన చాలామంది విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగారని వారంతా నేడు ప్రజా ఉపయోగకర కార్యక్రమాల్లో ఉన్నారని, వారంతా డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులుగా అనేక రంగాల్లో ఉండి పలు సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాక కళాశాలలో కొన్ని వేలమంది విద్యార్థులకు విద్యను అందించిన గురువులను గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. దీనిలో



భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో పూర్వ విద్యార్థులతో పాటు వీరంతా పాల్గొన నున్నట్లు వారు తెలిపారు.
దీనికి సంబంధించి అన్ని కార్యక్రమాలకు కార్యాచరణ పూర్తయినట్లు తెలిపారు.
ఈ వేడుకలను ఐదు కమిటీల ఆర్గనైజింగ్ లో నిర్వహిస్తున్నట్లు ఆయా కమిటీలు వారి బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఫుడ్ కమిటీ, కల్చరల్ కమిటీ, సావనీర్ కమిటీ, పబ్లిసిటీ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీ లతో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రానున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఎదురు కాకుండా పలు చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. కొన్ని వేల మంది విద్యార్థులు ఉల్లాసంగా గడపటానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. వర్షం పడినా ఇబ్బంది లేకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కారు పార్కింగ్ కు ప్రత్యేక స్థలం కేటాయించినట్లు తెలిపారు. వివిధ బ్యాచులవారు ప్రత్యేకంగా ఉండడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ ముఖ్య సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర రావు, అద్దంకి విప్లవ కుమార్, మల్లాది వాసు, మిరియాల రమణ గుప్తా, బోయపాటి వెంకటేశ్వరరావు, బెజవాడ రవిబాబు, ఎం ఏ రహీం, మక్కెన నాగేశ్వరరావు మువ్వా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన

**హుజురాబాద్ జనసముద్రం న్యూస్ జూన్ 5**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం సందర్శించారు.
నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి గర్భిణీ బాలింతలతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో



మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ఆప్తమాలజిస్ట్, రేడియాలజిస్ట్, డెంటిస్ట్ వంటి విభాగాల వారీగా ఓపి సంఖ్యను పరిశీలించారు. నెలవారి నివేదికలను సమీక్షించారు.
. అంతకుముందు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి సి హెచ్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ రమేష్, జమ్మికుంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పారిపల్లి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణాలపై తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు

- బియ్యం పంపిణీలో తేడా వస్తే కఠిన చర్యలు
- 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దకే పంపిణీ
- లబ్ధిదారుల వివరాలు సరి చూడాలని సూచన
తాసిల్దార్ నరసింహా కుమార్

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 5**
రాయచోటి పట్టణంలోని పలు చౌక ధరల దుకాణాల్లో మంగళవారం తహసిల్దార్ నరసింహ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా కొన్ని దుకాణాల్లో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బియ్యంలో తేడాలు ఉన్నట్టు గుర్తించారు.
**ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ..**
లబ్ధిదారులకు కేటాయించిన మొత్తం బియ్యంలో కొంత భాగాన్ని పట్టుకుని వేరేకు మళ్లించడం పూర్తిగా అక్రమం. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం



చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, 65 సంవత్సరాలు నిండిన వృద్ధులు, దివ్యాంగులపై ప్రత్యేక దృష్టితో ప్రతి నెలా వారికి ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలి అని ఆయన ఆదేశించారు. అదే విధంగా, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, మరణించిన లబ్ధిదారులవివరాలుసేకరించాలి. దీనికి సంబంధించి



ప్రతి కార్డు హోల్డర్ చిరునామా వివరాలు స్థానిక సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద ఉండే పెన్షన్ లిస్టు ఆధారంగా సరిచూడాలి అని సూచించారు.
ప్రతి న్యాయమైన లబ్ధిదారుడికి పూర్తి మోతాదులో నాణ్యమైన బియ్యం అందించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నాం. ప్రజల హక్కులను కాపాడటమే అధికారుల బాధ్యత అని అన్నారు.

# జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలోఅభివృద్ధి పనులు

**మల్కాజిగిరి,జనసముద్రం న్యూస్ 5**
మల్కాజ్గిరి నియోజకవర్గ ప్రజా సమస్యలు, అభివృద్ధి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి
1. రైల్వే లెవెల్ క్రాసింగ్ల వద్ద ఆర్యూబీలు నిర్మించాలని.
2. నిరుపయోగంగా ఉన్న వార్డు ఆఫీసులను కమ్యూనిటీ హాలుగా ఉపయోగించేందుకు అందుబాటులోకి తేవాలని (135 డివిజన్, అశోక్నగర్).
3. మచ్చబొల్లారం డివిజన్ సర్వే నం. 198,199 హిందూ స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ను తొలగించి ప్రదేశాన్ని పరిరక్షించాలని.
4. సఫిల్గుడా ఎస్ టి పి వద్ద డిసిల్టింగ్ చేయాలని, అవుట్ఫ్లో వద్ద ఫ్లోమీటర్లు ఏర్పాటు చేయాలని.
5. పారిశుధ్య కార్మికుల కొరత నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని.
6. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్లలో సి ఆర్ ఎం పి రోడ్ల పనుల్లో నిర్లక్ష్యం ఉన్నందున విజిలెన్స్ టీం వేయాలని, రోడ్లనాళాలు విస్తరించి, ఫుట్పాత్లు నిర్మించాలని
గతములో సూచించిన అభ్యర్థించిన ప్రతిపాదనలు పరిష్కారంలో జోనల్ కమిషనర్లు స్పందన లేకపోవడం విస్మయం గురిచేస్తుంది వారికి వివరించి



పరిష్కార దిశగా జిహెచ్ఎంసి ఆన్లైన్ లో చొరవ చూపాలని కోరాం.

# ముటుకూరు లోని ఆంధ్ర ఇవాంజికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు జరిగిన యూత్ మీటింగ్






**జనసముద్రం న్యూస్, జూన్ 5, దుర్గి మండలం, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా :**
సమాజంలోని యూత్ చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గంలో నడవడానికి ఆత్మీయంగా దేవునిలో ఎదగటానికి ది.04-06-2025 న హైదరాబాద్ నుండి వచ్చిన గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ వారు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ దుర్గి మండలం ముటుకూరు గ్రామంలోని ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు నిర్వహించిన యూత్ మీటింగ్ కు వెస్ట్ గుంటూరు సినడు ఎక్స్ యాక్టింగ్ బిషప్ ,పాస్టర్ కటికల యేసుదానం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో హైదరాబాదు నుండి వచ్చిన పాస్టర్ రెండం, పాస్టర్ సురేష్ యూత్ కు సంబంధించి బలమైన సందేశం అందించారు. వారి వెంట వచ్చిన టీం యేసుక్రీస్తు కు సంబంధించిన పాటలు, డ్యాన్సులతో యూత్ ను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించడం జరిగింది.
దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు మరియు ముటుకూరు ఏఈఎల్సి ఎక్స్ డెలిగేట్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ... వేసవి సమయంలో యూత్ కు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మంచి సందేశాన్ని అందించిన గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ వారి బృందానికి అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ముటుకూరు జెడ్పిహై స్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల సామేలు యూత్ ,స్త్రీలు, పురుషులు,సంఘస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్న కూటమి ప్రభుత్వ నేతలు







**జనసముద్రంన్యూస్, జూన్ 5, మాచర్ల :**
మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు నేటికి (జూన్ 4) ఎన్నికల లెక్కింపు జరిగి ఒక సంవత్సరం పూర్తయింది. ఒక సంవత్సరం క్రితం ఈరోజున వైసీపి నాయకులకు అందరికీ 151 సీట్లుకు గాను 11 సీట్లకు పరిమితం చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పరాజయం చూపెట్టారు. అలాగే ఈ విజయోత్సవం సందర్భంగా మాచర్ల పట్టణంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మాధార్ సాహెబ్, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, మాచర్ల నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, మాచర్ల మండల టీడీపి అధ్యక్షులు నేరేటి వీరాస్వామి అలాగే మాచర్ల పట్టణ టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జి లు, బూత్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, టిడిపి జనసేన , బిజెపి నాయకులు, కార్యకర్తలు మాచర్ల పట్టణ టిడిపి కౌన్సిలర్స్ కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.

# సైకో పాలన విముక్తి.. ఏపీలో పండుగ దినం..!






**జనసముద్రంన్యూస్, జూన్ 5, మాచర్ల :**
ఏపీని పట్టిపీడిస్తున్న సైకో పాలనను విముక్తి చేసి.., ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు పండుగ చేసుకుంటున్నారని మాచర్ల తెలుగుదేశం పార్టీ కేడర్ హర్షాతికాలను వ్యక్తం చేసింది. బుధవారం మాచర్ల పట్టణంలోని స్దానిక బస్టాండ్ సెంటర్ కూడలిలో భారీ కేక్ కట్ చేసి.., గత ఏడాది జూన్ 4న మాచర్ల శాసన సభ్యులుగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాధించిన అఖండ విజయాన్ని గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు కేకులను పంచుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
కూటమి ప్రభుత్వ నేతృత్వంలో, ఎమ్మెల్యే జూలకంటి సారథ్యంలోసంక్షేమం,అభివృద్ధేధ్యేయంగానియోజకవర్గం శాంతియుతవాతావరణంముందుకుపోతోందని వారు కొనియాడారు. ఏడాది పాలనలో అభివృద్ధి మంత్రంతో రాష్ట్రం ముందుకు పోతుంటే..,గంజాయి మామ జగన్ రెడ్డి నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని ఎద్దేవా చేశారు. వెన్నుపోటు రాజకీయాలకు, గొడ్డలి వేటు పొలిటికల్ డ్రామాలకు బ్రాండ్ అంబాసిడర్ గా పేరున్న జగన్ అండ్ కో.. నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందనివిమర్శించారు. నియోజకవర్గాన్నిసర్వతోముఖంగా తీర్చిదిద్దబడుతున్న వైనాన్ని చూసి.., జీర్ణించుకోలేక పిన్నెల్లి ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరతీస్తున్నారని ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 20వ తేదీని 'రెవెన్యూ డే' గా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు

**జనసముద్రంన్యూస్, జూన్ 5:**
రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాట్లకు 52 లక్షలు నిధులు విడుదల ప్రతి ఏటా జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో అవగాహనర సదస్సులు నిర్వహించాలని వెల్లడించింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Revenue (Ser.ll) Department - "Revenue Day" - Government declared 20th June of every year as "Revenue Day" for conducting awareness programs/events at Mandal and District Levels - Budget Release Order for Rs.52,00,000/- (Rupees Fifty Two Lakhs only) as Additional Funds to Land Administration Department -Administrative Sanction - Orders - Issued.

REVENUE (SERVICES.II) DEPARTMENT

G.O.RT.No. 532 Dated: 04-06-2025
Read the following:

1. G.O.Ms.No.81, Revenue ( Ser.II) Department, dated 04.03.2024.
2. Representation of A.P. Revenue Services Association, dated 22.01.2025.
3. G.O.Rt.No.1830, Finance (FMU-RVE) Department, dated 29.05.2025 along with e-file received from the Chief Commissioner of Land Administration, A.P., with C.No.2698730.

***

**ORDER:**
In the circumstances reported by the Chief Commissioner of Land Administration, A.P., in the reference 3rd read above, and in pursuance of the Budget Release Order issued by the Finance Department, Government, after careful examination, hereby accords Administrative Sanction for an amount of Rs.52,00,000/- (Rupees Fifty Two Lakhs only) as additional funds for the purpose of celebration of "Revenue Day" on 20th June every year, by conducting awareness programs/events among the Ryots/Public about the services extended by the Revenue Department at the Mandal and District levels across the State of Andhra Pradesh in relaxation of Treasury Control and Quarterly Regulation Orders, pending provision of funds by obtaining Supplementary Grants at an appropriate time during the Current Financial Year 2025-26.

2. The Chief Commissioner of Land Administration, A.P., is requested to strictly limit the expenditure under Head of Account 2070-00-800-00-21-310-312 to Rs.52.00 Lakhs only, and take further necessary action accordingly.

3. This order is issued with the concurrence of the Finance (FMU-Rev) Department vide their U.O. No.FIN01-FMUOPC(REV)/65/202517/2025-FMU-REV, dated:02.06.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

G JAYALAKSHMI
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT(FAC)

దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారు. ఆ తేదీన్నే ఇప్పుడు ఏపీలో రెవెన్యూ డే గా ప్రకటించడం విశేషం.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విజిట్ చేసిన జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్



**జనసముద్రంన్యూస్, జూన్ 5, మాచర్ల**
పల్నాడుజిల్లామాచర్ల మండలంలోని కంభంపాడు గ్రామపంచాయతీ నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్స్టిట్యూషన్ ప్లాంటేషన్ ఫిట్టింగ్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ద లింగప్ప, ఏపీ డి కొరటా మల్లికార్జున్, ఏపీఓ నాగ శ్రీనివాస్, టిఏ కిషోర్ బాబు, క్లస్టర్ టి ఏ గోవిందరాజ్, క్లస్టర్ సిసిఓ రాఘవ మరియు ఉపాధి శ్రామికులు పాల్గొనడం జరిగింది.

## యోగా ప్రతీ మానవాళి దినచర్యలో భాగం కావాలి ఎం ఎల్ ఏ మిరియాల శిరీష భాస్కర్



**అల్లూరి జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది 5**

రంపచోడవరం నియోజక వర్గ పరిధిలో గంగవరం మండలంలోఈరోజుజరిగిన యోగాంధ్ర కార్యక్రమములో రంపచోడవరం నియోజక వర్గ గౌరవ ఎం ఎల్ ఎ మిరియాల శిరీష భాస్కర్ గారు పాల్గొన్నారు యోగా వలన ప్రతీ మానవాళికి ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుంది ప్రతీ వక్కరు యోగా వలన కలిగే ప్రయోజనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక యాప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నందున ప్రతీవక్కరు యోగా పై అవగాహన తెచ్చుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేసారు ఈ కార్యక్రమములో ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ గారు దినేష్ కుమార్ గారు ,ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె సింహాచరం గారు మరియు నియోజక వర్గపరిధిలోగల అన్ని మండలాల మండల అధికారులు నాయకులు ప్రజలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జె.కె. సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 బెడ్ షీట్లు కవర్లు దిండు కవర్లు అందజేత.




**అల్లూరి జిల్లా,ఇంచార్జి జనసముద్రం న్యూస్,తేది 5**

చింతూరు ఆరోగ్య సామాజిక కేంద్రంలో బుధవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల బెడ్ లకు 100 బెడ్ షీట్లు కవర్లు100 పిల్లోకవర్లను ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆసుపత్రి సూపరింటెంట్ కోటిరెడ్డి కి అందజేయడం జరిగింది. రోగులకు బెడ్ షీట్లు పిల్లో కవర్స్ అందుబాటులో సరిపడా లేవని గతంలో జమాల్ ఖాన్ కు కోటిరెడ్డి విన్నవించగా జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి 100 బెడ్ షీట్ కవర్లు 100 పిల్లో కవర్లు తమ ట్రస్ట్ లోగో తో చేయించి అందజేయడం జరిగింది. గతంలో ఆసుపత్రి ఆవరణలో ట్రస్ట్ ద్వారా లక్షా 50 వేల రూపాయల వ్యయంతో త్రాగునీటి బోరును అడిగిన వెంటనే వేయించడం జరిగింది.అడిగినవెంటనేస్పందించిఆసుపత్రికిఉపయోగ పడే వాటిని అందజేయడం పట్ల సూపరింటెంట్ కోటిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాప్ నర్స్ జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎండి జావేద్, ఎస్ కే రసూల్, మండల నాయకులు ఎండి జహంగీర్, మార్కెట్కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, పాల్గొన్నారు.

## ఇది ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వం చారిత్రక విజయానికి ఏడాది పూర్తి



**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్, జూన్ 05:**

జూన్ 4న ఆంధ్రప్రదేశ్లో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని, సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచి ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.

ప్రజా తీర్పు కూటమి ప్రభుత్వం బాధ్యతను మరింత పెంచిందిని,చంద్రబాబునాయుడుపాలనానుభవం,పవన న్న ఆశయానికి నరేంద్ర మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైందని అన్నారు.ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ,ప్రజల ఆకాంక్షలు తప్పక నిరవేరుస్తుందని హామీ ఇచ్చారు.

తనని తొలిసారిగా గెలిపించిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. తనని వెన్నంటే ఉండి ముందుకు నడిపిస్తున్న మామ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదని, వారి మార్గంలో ప్రజాసేవే లక్ష్యంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

## విద్యార్థిని కాలేజీ ఫీజుకు కంబాల 35,000 వేలు ఆర్థిక సహాయం.



**గోకవరం జనసముద్రం న్యూస్ జూన్ 05:**

ప్రతిభ గల ఓ విద్యార్థిని కాలేజీ ఫీజుకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం 35,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. సీతానగరం గ్రామానికి చెందిన దూళ్ల ప్రసన్న బిఎస్సి నర్సింగ్ చదువుతుంది. ప్రతిబి గల విద్యార్థిని, అయితే కాలేజీ ఫీజు చెల్లించడానికి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతుంది. కంబాల శ్రీనివాసరావు పేదలకు చేస్తున్న సాయం గురించి తెలుసుకుని, ఆయన వద్దకు వచ్చి సహాయం చేయాలని కోరగా, స్పందించిన ఆయన ఆమె కాలేజీ ఫీజు 35,000 వేలు రూపాయలను రామసేన ప్రధాన కార్యదర్శి, గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు ద్వారా ఆమెకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, ఆనంద్ కృష్ణ, కోటేశ్వరరావు,పురుషోత్తం,రామసేనసిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఆవులను మరియు ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం

**- ఉల్లంఘించిన వారిపై జంతు హింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడును**

**- .జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 5**

ఆవులు దూడలు మరియు ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరమని, ఉల్లంఘించిన వారిపై జంతు హింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.

బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పశుసంవర్ధక శాఖ... "ఆవులు దూడలు మరియు ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం" అనే అంశంపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆవులు దూడలు మరియు ఒంటెల వధ నిషేధం అని, ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై జంతు హింస నివారణ చట్టం 1960 ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధము మరియు పశు సంరక్షణ చట్టం 1977ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై పాల్గొన్నారు.

## మంచి నీటి కొళాయిలను ప్రారంభించిన సర్పంచ్ ముత్యాలమ్మ భూ ద రాళ్ళ పంచాయతీ





**జిల్లా ఇంచార్జి,జన సముద్రం న్యూస్తేది 5**

అల్లూరి జిల్లాకొయ్యూరు మండలం,మారుమూల బూదరాళ్ల పంచాయితీ పరిధిలో కునుకూరు (పీవీటిజి వీధి)గ్రామంలో బుధవారం(జూన్-4) స్థానిక సర్పంచి ఆధ్వర్యంలో కొళాయిలు ప్రారంభించడం జరిగింది.స్వతంత్రం వచ్చి నేటికి కునుకూరు పివీటిజి వీధిలో రక్షిత మంచినీటి సదుపాయం లేక కిలో మీటర్ దూరం నడిచి వెళ్లి కలుషిత ఊటనీటిని సేకరించితెచ్చుకునేవారని,కలుషిత నీటిని సేవించడం వలన వ్యాధుల బారిన పడి ఎంత మందో గిరిజనులు అనారోగ్యంతో బాధపడి మరణించడం జరిగిందని సర్పంచి సాగిన ముత్యాలమ్మ అన్నారు.వార్డ్ మెంబర్ సంజీవ్ ప్రత్యేక చొరవ తీసుకొని బేస్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి బోర్ వెల్ తీయించడం జరిగిందని,దానిని పంచాయితీ నిధులతో గ్రామానికి డైరెక్ట్ పంపింగ్ ద్వారా,12 కొళాయిలద్వారా రక్షిత మంచినీటి సదుపాయం కల్పించినందువల్ల సర్పంచి ముత్యాలమ్మ,వార్డ్ సభ్యులు సంజీవ్ లకు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సంజీవ్,సత్యవతి, కునుకూరు అంగన్వాడీ టీచర్,ఆయా మరియు గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,

**- మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు వేద మంత్రం చరణాల మధ్య పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**





**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,జూన్ 5:**

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గోకులం పదో వార్డులో దుర్గమ్మ దేవాలయం ఎదురుగా శ్రీ విఘ్న వినాయక సుబ్రహ్మణ్యేశ్వర అయ్యప్ప స్వాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని దేవాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెల్యే కి దేవాలయ ప్రతినిధులు మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రోచనాలతో పురోహితులు పూర్ణకుంభవమంతో ఘన స్వాగతం పలికారు.అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆది పూజ దేవుడు విఘ్న వినాయకునికి సకల ప్రసాదింప చేసే సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శివశక్తి విష్ణు మాయతో అవతరించిన శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కి సర్వ దేవతా నిలయమైన పదినెట్టాంబటికి ఎమ్మెల్యే అష్టోత్తర నామ చరణావళితో మంగళ హారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం దేవాలయ ప్రతినిధులు దేవాలయ అభివృద్ధి కొరకు పలు అంశాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకురాగా,సత్వరమే స్పందించిన ఎమ్మెల్యే మీరు చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమంలో సమాజ శ్రేయస్సు కొరకు నా వంతుగా దేవాలయ అభివృద్ధి కొరకు సంపూర్ణ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలియజేశారు.

## వెన్నుపోటు దారులు దోపిడీదారులు, 420 లు కలిపి రోడ్డెక్కిన రోజు -కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 4 :**

భారతదేశ రాజకీయాల చరిత్రలో 11 సిబి ఐ కేసులు,6 ఈ డి కేసులు పెట్టించుకుని , 13 ఏళ్లుగా కోర్టులు ఇచ్చిన బెయిల్ పై ఉండి జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వెన్నుపోటు రాజకీయాలకు ఒక అవినీతి చరిత్రకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని కల్లుగీత కార్మిక శాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య అన్నారు . బుధవారం హరిత హెూటల్ లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ వెన్నుపోటుదారుడైన జగన్ రెడ్డి పార్టీ వైఎస్సార్సీపి ఈరోజు వెన్నుపోటు దినం పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం హాస్యాస్పదం. 19 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏమాత్రం నెరవేర్చకుండా వెయ్యి రూపాయలు పెన్షన్ మొత్తాన్ని ఐదేళ్లపాటు సంవత్సరానికి ?250 చొప్పున పెంచిన జగన్ రెడ్డి, మద్యం మాఫియా కుంభకోణంలో ఐఏఎస్, ఐపీఎస్, అధికారులను, అలాగే తన తోటి ప్రముఖ నాయకులైన ఏ ఫోర్ గా ఉన్న మిథున్ రెడ్డి లాంటి నాయకులను మద్యం మాఫియా కేసులో ఇరికించి తాను పవిత్రుడంటూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదంటూ వెన్నుపోటు దినంపేరుతో నిరసన తెలుపడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ చర్యలను విద్యావంతులు ప్రతి ఒక్కరూ తీవ్రంగా విమర్శిస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు 16 వేల డీఎస్సీ ఉద్యోగాలను జూన్ మొదటి వారంలో తల్లికి వందనం పేరుతో ప్రతి బాలికకు 15000 చొప్పున ఆర్థిక సహాయం చేస్తోంది అలాగే ఆగస్టు 15 నుండి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనుంది

అలాగే ప్రస్తుతం మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తుంది. చీప్ లిక్కర్ ను సరఫరా చేసి వేల మంది ప్రాణాలను బలిగొన్న జగన్ రెడ్డి ప్రభుత్వం, తాను చేసిన గోతిలో పడి లిక్కర్ మాఫియాలో వైఎస్ఆర్సిపి ప్రముఖ నాయకులే కాకుండా ఐఏఎస్ ఐపీఎస్ ప్రముఖులను కూడా కేసులలో ఇరికించి ఈరోజు వెన్నుపోటు దినం పేరుతో నిరసన తెలుపడం హాస్యాస్పదం. పేదల కింద పట్టాల పేరుతో పది లక్షలు చేయని భూములను, 50 లక్షల రూపాయల చొప్పున కొనుగోలు చేసి వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడి నిరుపేదలకు మొండి చేయి చూపించింది. మూడు రాజధాని పేరుతో ఈ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంది.

తెలుగుదేశం ప్రభుత్వంలో 72 శాతం పూర్తి చేసిన పోలవరం ప్రాజెక్టును మూలపడేవేసి ఆ ప్రాజెక్టు విజయాన్ని మూడింతలు చేసింది. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపించాలంటే అధినాయకునికి ముడుపులు చెల్లించుకుంటే కొత్త పరిశ్రమలు రాని దుస్థితి నెలకొంది. నేడు నేడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత 12 లక్షల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావడంతో సుమారు పది లక్షల మంది నిరుద్యోగులకు అవకాశాలు దక్కాయి. జగన్ రెడ్డి నిర్వాకం మూలంగా అమర్ రాజా లాంటి ప్రముఖ పరిశ్రమలో ఇతర రాష్ట్రాలకు వెళ్లాయి మరెన్నో పరిశ్రమలు తాము చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకున్నాయి. ఈ రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం తోడ్పడడం జగన్ రెడ్డి నేడు వాగ్దానాలు టిడిపి ప్రభుత్వం నెరవేర్చలేదని వెన్నుపోటు దినం పేరుతో నిరసన కార్యక్రమాలు చెప్పడం ఆ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు నిర్దర్శనం. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్న జగన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోవడం అతని అసమర్థతకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ప్రజలకు మాయమాటలు చెప్పి ఇచ్చిన వాగ్దానాల్లోనూ నెరవేర్చకుండా అరాచక పాలన చేసి వేలాదిమంది టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేల కోట్ల రూపాయల ప్రభుత్వ డీకేటి భూములను ఆ పార్టీ నాయకులు కాజేసి ఈ రాష్ట్రంలో కొత్తగా వచ్చే ప్రాజెక్టులను అడ్డుకొని ఒక అరాచక పాలన చేసిన జగన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు ప్రజలు కన్నెర్ర చేయడంతో 11 సీట్లకు పడిపోయిన సిగ్గు ఎగ్గు లేకుండా రోడ్లెక్కి వెన్నుపోటు దినం పేరుతో నిరసన చేయడం ఆ పార్టీ ఇవాళకోరు రాజకీయాలకు ప్రతిక్షని దర్శనం. ఈ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో పడవేసి రోజులు దగ్గరపడ్డాయి, లిక్కర్ కేసులో పెద్ద తలకాయలు అన్ని జైలుకెళ్లడం ఖాయం జగన్ ఏంటి జగన్ రెడ్డి వంతు అతి తొందరలోనే వస్తుందని రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండలం పక్షాన తెలియజేస్తూ ఆ పార్టీ నాయకుల దివాలా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. పత్రికా విలేకరుల సమావేశంలో ఒంటిమిట్ట మండలం టిడిపి మాజీ అధ్యక్షులు పామూరు సుబ్రహ్మణ్యం మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, మామిళ్ళ రామకృష్ణ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వం సాధికారత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడి సూపర్వైజర్ మేరీ...!!



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి**

ద్వారకాతిరుమల,జూన్5, జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు నందుగలద్వారకాతిరుమలమండలంద్వారకాతిరుమల సెక్టార్ ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో కిశోరి వికాసం 2.0 కార్యక్రమంలో భాగంగా ఈరోజు నాయకత్వం మరియు సాధికారకతలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ మేరీ పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న మేరీ మాట్లాడుతూ నాయకత్వం లక్షణాలు అంటే మనం చేసే పనిలో కాని చదువులో కాని తీసుకునే బాధ్యతలో కాని కచ్చితత్వం, సమర్థత, పెంపొందించుకోవడంతో పాటు తోటి వారికి మన పరిధికి లోబడి సహాయ సహకారాలు అందించడం మంచి నాయకత్వం అవుతుందని వివరించారు.

సచివాలయం 2 జిఎంఎస్ కె. లక్ష్మి సుజన మాట్లాడుతూ సాధికార కథ అనగా బాలికలు మంచి స్థిరమైన సరి అయిన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ వృత్తి విద్య ఉద్యోగ వ్యాపార వివాహ విషయాలలో ఎంపిక చేసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటంమని తెలియజేసారు. అంతేకాకుండా ఆర్థిక స్వతంత్రాన్ని రాజకీయ అధికారాన్ని కలిగి ఉండటం అని వివరించడంజరిగింది. పని ప్రదేశాలలో పురుషులకు స్త్రీలకు వేతన సమానంగా ఇవ్వడం మరియు స్త్రీలకు గల రక్షణ చట్టాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.2001 లో ప్రారంభించిన జాతీయ మహిళా సాధికార కథ విధానం వలనే మహిళలకు వృత్తి విద్య వ్యాపారరంగాలలో రిజర్వేషన్ కల్పించడం జరిగింది. మరియు యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా సృజన అంగన్వాడి వర్కర్లతో కిషోరి బాలబాలికలతో యోగా సెషన్ నిర్వహించడం జరిగింది. వీటిలో భాగంగా తడాసనం కోణాసనం త్రికోణాసనం, శ్వాస క్రియ ప్రాణాయామాలు, కపాలభాతి, గరుడాసనం వృక్షాసనంపాదహస్తాసనం నౌకాసనం శశాంకాసనం, వాయుయానఆసనం వంటివి వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు, కిషోర్ బాలి బాలికలు మహిళలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జనగాం,అత్మూర్ లో భూ భారతి రెవెన్యూ సదస్సులు





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్5)**

నూతన రెవెన్యూ చట్టం భూ భారతి అమలులో భాగంగా ప్రజల వద్దకే రెవెన్యూ సిబ్బంధి అనే నినాదంతో సమస్యల పరిష్కరం కై పెద్దేముల్ మండల కేంద్రంలో రెండవ రోజులో భాగంగా జనగాం,అత్మూర్ గ్రామాల్లో స్థానిక ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ అధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.భూ రికార్డ్ లల్లో సమస్యల లోటు పాట్లు సరిచేయుటకు ఇతర భూ సమస్యల పరిష్కరం కై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తేలిపారు. భూముల రికార్డుల్లో కానీ సర్వే నంబర్లలో తప్పు ఉన్న అసైన్డ్ భూముల దరఖాస్తుల స్వీకరణ లాంటి వాటి పరిష్కరం కై దరాఖాస్తులను రెవెన్యూ సదస్సులల్లో ఇవ్వాలని ఎమ్మార్వో తేలిపారు.భూ సమస్యలు ఎవైనా రైతులకు సంబందించి ఉంటె అట్టి సమస్యలను అధికారులు ఉచితంగానే పరిష్కరిస్తారని తేలిపారు.ఈ రెవెన్యూ సధస్సులు జూన్ 20 వరకు కోనసాగుతాయని తేలిపారు.

మండలంలో రెవెన్యూ సదస్సులు అధికారులు రెండు గ్రూపులుగా ఏర్పడి సదస్సులు నిర్వహిస్తున్నారని తేలిపారు.ఈరోజు జనగాం లో సర్వే నంబర్ మిస్సింగ్-4,డిఎస్ పెండింగ్-2,పేరు సవరణ-1,పెండింగ్ వారసత్వం-3 మొత్తం 10 దరఖాస్తులు వచ్చినట్లు తేలిపారు. ఆత్మూర్ లో మిస్సింగ్ సర్వే నంబర్-21,పెండింగ్ మ్యుటేషన్-1,అసైన్డ్ భూమి సమస్యలు-12,వారసత్వం-16,ఇతర సమస్యలు-29 మొత్తం దరఖాస్తులు 79 అందినట్లు ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ తెలిపారు.

ఈకార్యక్రమములోడిప్యూటీతహశీల్ధార్ శ్రీనివాసులు, ఆర్ఐ రిచర్డ్ సైమన్స్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అవినాష్,ముస్తఫా,రమేష్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి,రికార్డ్ అసిస్టెంట్లు మహేష్, హరీష్,లక్ష్మి మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**- ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి.**
**- పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 5:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ కి పలు సమస్యలతో కూడిన పిడిఎస్యు జిల్లా ప్రతినిధి బృందం నెంబర్వన్ ఇవ్వడం జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల సంఘం పిడిఎస్యు వినతిపత్రం అందించిన అనంతరం
పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉన్నది బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతున్నది తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత కు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేత గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



మరోపక్క ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిశాయనీతమఇష్టానుసారంఫీజులు దండుకుంటూ అంగు ఆర్భాటాలు చూపించే విధంగా పాంప్లెట్లు పట్టుకొని గ్రామాలపై దండయాత్ర వలె అడ్మిషన్ల ప్రక్రియకొనసాగిస్తున్నారనీ కానీ ఉన్నత అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉన్నత అధికారులు ఫీజుల దోపిడిని నియంత్రించి కార్పొరేటు ప్రైవేటు అనుమతులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాలుగా టై బెల్టు బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలవరించాలని పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను అధిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్ టౌన్ నాయకుడుశేఖర్ దీపక్ సుందర్ ఆసిఫ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళిక రూపొందించాలి**
**- టీ బి నివారణకు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి,పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**
**- ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,**





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 5**

మహబూబాబాద్ జిల్లా ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు జిల్లా కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్, లతో కలిసి సీజనల్ వ్యాధులు, టీబి నివారణ తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా జిల్లాలోనీ ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాల పై పూర్తి అవగాహన తీసుకోవలసినజాగ్రత్తలపైక్షేత్రస్థాయిలోగ్రామపంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని, అందుకు స్త్రీశిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, మెప్మా, స్వయం సహాయక బృందాలు, తదితర సాధనాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు,


జిల్లాలో టిబి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కాలేజీలు ప్రకటించిందని, జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, ప్రస్తుతం ఉన్న నివేదికల ప్రకారం ప్రత్యేక మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయాలని సూచించారు,
ప్రజలకునిత్యంఅందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలనిహాస్పిటల్లోఅన్నివసతులు కల్పించాలని, ముందస్తుప్రణాళికరూపొందించాలని,వైద్యసేవలలో నిర్లక్ష్యం వహిస్తేచర్యలు తీసుకుంటామన్నారు,
ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పూరీలో ఈగలు మయూరా హోటల్ లో పరిశుభ్రత లోపం

**-"ఈగే కదా!" హెూటల్ సిబ్బందికి నిర్లక్ష్య వ్యాఖ్యపై కస్టమర్ల ఆగ్రహం**
**- స్పందించని మున్సిపల్ సిబ్బంది**
**- అసిస్టెంట్ కమిషనర్ వ్యాఖ్యలు దుమారం**

**జనసముద్రం కరీంనగర్, జూన్ 5**

కరీంనగర్ బస్టాండ్ సమీపంలోని ప్రముఖ మయూరా హెూటల్ పరిశుభ్రతపై మరోసారి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం టిఫిన్‌కి హెూటల్‌లోకి వెళ్లిన భగత్ నగర్‌కు చెందిన భాస్కర్ శ్రీను కుటుంబంతో కలిసి పూరీ ఆర్డర్ చేయగా, అందిన పూరీ కర్రిలో చనిపోయిన ఈగలు దర్శనం ఇచ్చాయి. ఈ దృశ్యాన్ని చూసి కంగుతిన్న కస్టమర్లు హెూటల్ సిబ్బందిని నిలదీయగా, "ఈగే కదా!" అంటూ నిర్లక్ష్యంగా స్పందించారు. ఈ ఘటనను మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జక్కుల సువార్త దృష్టికి తీసుకెళ్లిన కస్టమర్లకు, "ఈ విషయాన్ని పత్రికలో వేయించండి" అంటూ ఆమె చెప్పినట్టు సమాచారం. ప్రజల ఆరోగ్యాన్ని ఉద్ధరంగా తీసుకుంటున్న అధికారుల వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లిన యువకులు ఉదయం 11:30 అయినా అక్కడ ఒక్క సిబ్బంది కనిపించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే సంఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన సమయంలో మునిసిపల్ సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అధికారుల నిర్లక్ష్యం, హెూటల్ నిర్వాహకుల






బాధ్యతారాహిత్యంపై కరీంనగర్ ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహావేశం వ్యక్తమవుతోంది. తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# రేషన్ పంపిణీని ప్రారంభించిన యాగంటి మల్లిఖార్జునరావు

**జనసముద్రంన్యూస్, జూన్ 5, మాచర్ల :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఓ వార్డు లో రేషన్ దుకాణంలో జూన్ నెల తాలూకా రేషన్ బియ్యం పంపిణీ ని మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంజుల వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# ఇందిరమ్మ హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన దిశా కమిటీ సభ్యురాలు ఏసు మణి

**జనసముద్రం న్యూస్ దమ్మపేట మండలం:**

రాచూరుపల్లి పంచాయితీ లచ్చాపురం గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాలతో ఇందిరమ్మ ఇల్లు హక్కు పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశాకమిటీ సభ్యురాలు యేసు మణి, పంచాయతీ సెక్రెటరీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మరియు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యేసుమణి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం అని ఈ ప్రభుత్వానికి జెండా కన్నా ఎజెండా ముఖ్యమని , మతం చూడం, కులం చూడం ,పార్టీ చూడం, జెండా చూడం, కానీ పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందజేయడమే మా లక్ష్యం అని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నార్లపాటి రాంబాబు సుమాంజలి మాట్లాడుతూ మేము టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మైనప్పటికీ ఈ ప్రజా ప్రభుత్వం మా పేదరికం ని గుర్తించి మాకు ఇల్లు మంజూరు



చేసినందుకు చాలా సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డికిఎమ్మెల్యేజారే ఆదినారాయణ మా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.
నిరంతర శ్రామికుడు, అనితర సాధ్యుడు, ప్రజా బాంధవుడు, అనునిత్యం ప్రజల కొరకై తపించే నాయకుడు మా జారే ఆదినారాయణ లాంటి ఎమ్మెల్యే మాకు దొరకడం మా అదృష్టమని అని తెలిపారు.

# ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సు పాల్గొన్న ప్రజాప్రతినిధులు




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (జూన్.05)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు ఉన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన "భూ భారతి" చట్టం అమలులో భాగంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధి కొండాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఘట్కేసర్ మండల నాయబ్ తహశీల్దార్ కే.రాజేందర్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించినారు.భూభారతి చట్టానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని భూమి ఉన్న ప్రతి ఒక్కరు వారి ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని,
ఇందులో భాగంగా మీ యొక్క భూ సమస్యలు ఏమైనా ఉన్న యడల మీ గ్రామంలో నిర్వహించు రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ధరఖాస్తులు ఇవ్వగలరు.ధరఖాస్తు ఫారం రెవెన్యూ సదస్సు నిర్వహించు అధికారుల దగ్గర పొందగలరు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,ఘట్కేసర్ మండల రెవెన్యూ అధికారులు గిర్దవార్ సాయిరాం,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి,ప్రవీణ్,జూనియర్అసిస్టెంట్ రవితేజ, జూనియర్ అసిస్టెంట్ మున్ని,జూనియర్ అసిస్టెంట్ సునీత,కంప్యూటర్ ఆపరేటర్,రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిలుగుల గ్రామంలో లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**జనసముద్రం న్యూస్ జూన్ 5 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల పరిధిలోని జిలుగుల గ్రామానికి చెందిన వేముల శ్రీకాంత్ కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 60.000 వేల రూపాయల గల చెకును కాంగ్రెస్ పార్టీగ్రామశాఖఅధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యములో భాదితునికి చెక్ ను అందించినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ.
వేముల శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్యం బాగుకోసం ఈ సహాయనిధి చెక్కును అందించామని ఈసందర్భంగా అన్నారు.
ఈ కార్యక్రమములో మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉపసర్పంచులు తంగేళ్ల ప్రవీణ్ కుమార్,ముచ్చ బుచ్చిరెడ్డి, బిల్లా ప్రభాకర్, బిల్లా




సమ్మిరెడ్డి, కుక్కల రాయ మల్లు, కుక్కల ఎర్రయ్య, వేముల రాజమౌళి, ఆరెపల్లి ప్రభాకర్, తంగేళ్ల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందచేసిన వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర



**జనసముద్రం న్యూస్ జూన్.5 గంగారం మండలం :**

బావురుగొండా గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పేద వారి చిరకాల కల అయిన సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఎంపిక చేసిన లబ్ధిదారులు మొత్తం 9 మందిలో ఇద్దరికి ముడిగ నర్సమ్మ వజ్జ అమలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఈ రోజు తాజా మాజీ వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతాయ్య యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ పంచాయతీ సెక్రటరీ అల్లెం కృష్ణవేణి ల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఈసం సమ్మయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముడిగ పోతయ్య వజ్జ సారయ్య మేడ వినోద పాపయ్య శ్యామల సూర పాపయ్య ముడిగ వెంకటయ్య ఈక రవికుమార్ ముడిగ సుధీర్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయుడి ప్రచారం

**కామేపల్లి జనసముద్రం జూన్ 5:**

కామేపల్లి మండలం పండితాపురం పశువుల సంతలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా బుధవారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ZPHSలో తెలుగు టీచర్ గా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ప్రచారం నిర్వహించారు. మత్తు బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తున్నట్లు తెలిపారు.
మద్యం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని అన్నారు.




H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# భూ సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు



**కామేపల్లి జనసముద్రం జూన్ 5:**
భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెండవ రోజు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ సుధాకర్ అన్నారు. మండలంలో బుధవారం, ఊట్కూరు మరియు లాల్ యాదవ్ గ్రామపంచాయితీకార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.
ఈ సదస్సులో పలువురు రైతుల నుంచి భూ సమస్యలు, పాస్ బుక్కు సమస్యలు, రీ సర్వే, ముటేషన్ కు సంబంధించిన తదితర అంశాలపై పలువురురైతులునుండిదరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో తాహసిల్దార్ సుధాకర్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులుసందేహాలనుసదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలను చేసారు. డాక్యుమెంట్లు లేనివారు మరియు పూర్వం తప్పులు పడిన వాటికి సంబంధించినవి సరిచేసు కోవాలిని తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తొందరగా పరిష్కరిస్తామన్నారు.
ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ఉపయోగించుకొని పట్టాదారు, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రహీం,ఎం ఆర్ ఐ విజయ, సక్రు, జూనియర్ అసిస్టెంట్ లు బావ సింగ్, మోసం రవి, రమేష్, శ్రీను, ఉపేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విడుదల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీమంజూరు చేస్తాం

## ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడుమ బుజ్జు పటేల్



**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్,జూన్ 5,**
: ప్రజా పాలనలో గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు నాయకులు అధికారులతో విచారణ జరిపి పేదవారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వేద్మ బోజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల ఎంపీడీవో సమావేశమాల్లో మండలంలోని పోనకల్, జన్నారం, చింతలపల్లి, లింగయ్య పల్లె, బాదం పెల్లి, గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హక్కు పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాలనలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేశామని, గ్రామాలలోని ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని, అర్హులంతా అధైర్య పడకూడదని, ప్రభుత్వం ఇండ్లు లేని అర్హులందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని ప్రజల అభివృద్ధికి ఆటంకం కలుగజేస్తున్న అటవీశాఖ తనిఖీ కేంద్రంలో లను తొలగించడానికి వెనుకాడబోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల అక్కు పత్రాలు పొందిన నాటి నుండి 45 రోజులలో ప్రారంభించాలని ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తెలిపారు.
వీలైనంత తొందరగా కట్టుకున్న లబ్ధిదారులను సన్మానించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదనిఎమ్మెల్యే అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పోనకల్ పిఎసిఎస్ సొసైటీలో జిలుగు, పలు రకమైన వడ్ల విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు అందజేస్తున్న సన్నబియ్యాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జనార్ధన్, ఎంపీడీవో హుమర్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, పట్టణ అధ్యక్షుడు ధూమల్ల రమేష్, జన్నారం ఎఎంసి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ఫసిఉల్లా, పోనకల్ పిఎసిఎస్ చైర్మన్ అల్లం రవి, నాయకులు సుభాష్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, ఇసాక్, ఎఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపల్ ముత్యం సతీష్, ఇందయ్య ప్రవీణ్ భీమనేని గంగన్న రాజన్న లు, స్వామి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# పీడ విరగడయింది.. ప్రజలందరూ సంబరాలు చేసుకోవాలి:

## జనసేన మాచర్ల నియోజకవర్గం అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు.





**జనసముద్రంన్యూస్, జూన్ 5, మాచర్ల :**
డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా సందర్భంగా 'పీడ విరగడయింది' పేరుతో రాష్ట్రవ్యాప్తంగాప్రజలందరూసంబరాలుచేసుకోవాలని జనసేన కేంద్ర కార్యాలయం నిర్ణయించిన సందర్భంగా ఇందులో భాగంగా బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ మెయిన్ రోడ్డు లో జనసేన నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు పాల్గొని దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్ రావు మీడియాతో మాట్లాడుతూ
గత వైసిపి ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమాలు, అవినీతి, భౌతిక దాడులు జరిగాయన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొమరలాల్ కృష్ణ గౌడ్, షేక్ అబ్దుల్ షరీఫ్, మదీనా, వినోద్, గుమ్మడి నాసరయ్య, ఏచూరి సురేష్, కందుల నారాయణరెడ్డి, నాగేశ్వరరావు, ఎం. లింగారెడ్డి, సాగి ఆంజనేయులు, బార్లపూడి మల్లిఖార్జునరావు, నల్ల మస్తాన్, ఆవుల వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, జిడ్డు చిన్న సత్యం, కొబ్బరి కొండలు, సంచుల శ్రీను, సంకురి నరసింహారావు, ఉప్పుతోళ్ల శ్రీనివాసరావు (ముఠామేస్త్రి), కొప్పుల గోపి తదితరులు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేశారు అని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వానికి తేడాది

## పాలకొండ నియోజకవర్గం ఎండీఏ కూటమి జనసేన టిడిపి



**జనసముద్రం న్యూస్ రిపోర్టర్. ఏ హరి. జూన్ 5**
బిజెపి ముఖ్య నాయకులకు కార్యకర్తలకు జనసైనికులకువీరమహిళలకుపేరుపేరునానమస్కారం.. కూటమి అఖండ విజయానికి ఏడాది పూర్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాక్షసురాజ్యం ఏర్పడి ఏడాది సుపరిపాలంతో ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి పరిపాలన నడుస్తుంది కనుక జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ విజయానికి ఏడాది పూర్తి అయిన తరుణంలో ఈరోజు సాయంత్రం 6 గంటలకు వీధిలో ఇండియా కూటమి జనసేన శాసనసభ్యులు శ్రీ నిమ్మకు జయకృష్ణ గారు ఆధ్వర్యంలో యంండియా కూటమి
ముఖ్య నాయకుల సమక్షంలో సంక్రాంతి దీపావళి కలిపి పండగ చేస్తుందని అనే నూతన కార్యక్రమానికి జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ రో ఈ రో జ్ వీర మహిళలకు రంగు వల్లలు వేసి కూటమి ప్రభుత్వ విజయాన్ని పండుగ కార్యక్రమం చేయడం జరుగుతుంది వైఎస్ జగన్మోహన్ రెడ్డి పీడ విరగడైన ఏడాది పేరుతో సాయంత్రం పూట దీపాలు వెలిగించి తపాకాయలు కాల్చి రంగులు పండగ చేసుకుందాం అని తెలిపారు.

# టియుసిఐ జిల్లా కమిటీ సభ్యులుగా పూన్నెం రవి



**జనసముద్రం న్యూస్.జూన్ 5 గంగారం:**
ఈ రోజు తొర్రూరులో జరిగిన టియుసిఐ జిల్లా ప్రధాన మహాసభలో జిల్లా కమిటీ సభ్యులుగా గంగారం మండలం పందెం గ్రామానికి చెందిన పున్నెం రవి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో జిల్లా టియుసిఐ అధ్యక్షులు కొత్తపల్లి రవి జక్కుల యాకయ్య అర్వపల్లి వెంకన్న కార్యదర్శి జి.రామయ్య ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం రవి కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# భువనగిరి టౌన్ నూతన సీఐ రమేష్ ని సన్మానించిన పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**యాదాద్రి భువనగిరి జిల్లా జనసముద్రం న్యూస్,జూన్.05)**
భువనగిరి టౌన్ నూతన సీఐ రమేష్ ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్.వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని,త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్నందున టౌన్ లో పోలీస్ పికేట్లు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ,అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ శరత్,కంఠం కిషోర్ పటేల్,నర్సింగ్ రావు,విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ ఆఫీసర్లు అందరూ మందులను పోర్టల్ లో ఎంట్రీ చేయాలి

## డాక్టర్ బి రవి రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.



**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జూన్ 05:**
మహబూబాబాద్,జిల్లాలోవైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్లకు "ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం" పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫార్మసీ ఆఫీసర్లు అందరూ ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించిన, తాత్కాలిక పద్ధతులైన అంతరా ఇంజక్షన్స్, ఓరల్ పిల్స్, ఐ యు సి డి, జిల్లాకు వచ్చిన మందులు, అన్నీ కూడా పోర్టల్ లో, అప్లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో మందులన్నీ మూడు నెలల స్టాక్ ఉంచుకోవాలని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, లో కియా, ఫార్మసీ ఆఫీసర్ రామారావు, డిపిఓ నీలోహన, డిడిఎం సౌమిత్, సూపర్వైజర్ రవి, రాజ్యలక్ష్మి విసిసిఎం, ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఈనెల 5న పెరకపల్లెలో పోచమ్మ తల్లివిగ్రహ ప్రతిష్ట

**-06న పెద్ద ఎత్తున పోచమ్మ బోనాలు..**
**- ఆలయం వద్ద కొనసాగుతున్న హోమం కార్యక్రమాలు..**



**జనసముద్రం న్యూస్ జూన్ 5**
సైదాపూర్:కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరకపల్లె గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయం వద్ద రెండు రోజులుగా హోమం కార్యక్రమాలు,కుంకుమపూజలుపెద్దఎత్తునజరుగుతున్నాయి.ఈనెల 5న గురువారం ఉదయం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**
5న పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.6న పోచమ్మ బోనాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాలకుర్తి సుబ్రమణ్య శర్మ చేతుల మీదుగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరుగుతుందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో పోతరాజు శ్రీనివాస్,ముత్యాల మల్లేష్ యాదవ్,ప్రముఖ డాక్టర్ పోతురాజు శ్రీనివాస్,ఎల్చయ్య, మల్లేశం,వేణు,వేణుగోపాల్,శ్రీనివాస్,ఎల్చయ్య, కరుణాకర్,కనకయ్య,జక్కోజ్ కుమార్,నాగభూషణం, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ఎంపీ కి ఏడాది పూర్తి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనసముద్రం న్యూస్,జూన్ 5:**
మహబూబాబాద్ జిల్లా ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ గెలిచి సంవత్సరం ఐనా సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీశ్రేణులు ఎంపీ పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు,ఇచ్చి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి తో గెలిచానని ఎల్లవేళలా వారికి అండగా ఉంటూ వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు,
ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు ,పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.05)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం అన్నంపట్ల,రహీంఖాన్ గూడ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సంబంధిత సమస్యల పరిష్కారం,భూభారతిచట్టం పై అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా ప్రజల నుండి భూ సమస్యలు సమస్యలు తెలుసుకొని,వారి నుండి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ భగత్,ఆర్ ఐ వెంకట్ రెడ్డి,అన్నంపట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి బాల లక్ష్మి,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తల్ల శ్రీనివాస్ గౌడ్,నాయకులు తిక్క భాస్కర్,మాజీ వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్,నాయకులు పర్వతం రాజు,పర్వతం కృష్ణపర్వతం శ్రీహరి,కందాడి పోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
జనసముద్రం న్యూస్ Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram